
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 238 | శనివారం 18-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా

- ఉత్తరాది, దక్షిణాది పేరుతో విషం చిమ్ముతున్నారు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ

దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రా లకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి

-మిగతా 2లో

# కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు



### నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ జైన్‌తో చర్చించాం

- వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి
- 20న సిఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు
- కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నాం
- తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ,సామాజిక తెలంగాణ

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు.శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు,

-మిగతా 2లో




### పదేళ్లు అధికారంలో ప్రజలను
## ఎందుకు కలవలేదు

- ఇప్పడే పాదయాత్ర చేయాలని ఎందుకనో
- కెటిఆర్‌పై విమర్శలు గుప్పించిన కవిత
- ప్రజాసమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని నిదీస్తాం
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,సామాజిక తెలంగాణ

పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆర్ఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని

-మిగతా 2 లో



### ఇరాన్‌తో ఒప్పందానికి
## దగ్గరలో ఉన్నాం

- రెండు దేశాల మధ్య వచ్చే వారాంతంలో చర్చలు
- యుద్ధం త్వరగా ముగియాలి
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి


వాషింగ్టన్

అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఒప్పందానికి దగ్గరలో ఉన్నామని తెలిపారు. వచ్చే వారాంతంలో అమెరికా, ఇరాన్ దేశాల మధ్య చర్చలు జరగొచ్చని చెప్పారు. యుద్ధం త్వరగా ముగుస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. "ఏం జరగనుందో మనం చూడబోతున్నాం. ఇరాన్‌తో ఒప్పందం చేసుకోవడానికి చాలా దగ్గరలో ఉన్నామని నేను అనుకుంటున్నాను" అని ట్రంప్ చెప్పారు. వైట్‌హౌజ్ బయట రిపోర్టర్లతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత లాస్ వేగాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన 'ఈ యుద్ధం చాలా త్వరలో ముగియాలి' అని తెలిపారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవోన్‌తో మంచి చర్చలు జరిగాయని ట్రంప్ చెప్పారు. వారిని వైట్ హౌజ్‌కు ఆహ్వానించి శాశ్వత శాంతి

-మిగతా 2 లో

## 'టైమ్' ప్రభావశీలుల జాబితా విడుదల

- ట్రంప్, జిన్‌పింగ్, మమ్దానీ వంటి నాయకులకు చోటు
- నేపాల్, బంగ్లా పీఎంలకూ దక్కిన స్థానం
- కనిపించని భారత ప్రధాని మోడీ పేరు



న్యూఢిల్లీ,సామాజిక తెలంగాణ

ప్రతిష్టాత్మక టైమ్ మ్యాగజైన్ 2026 సంవత్సరానికి విడుదల చేసిన ప్రభావశీలుల జాబితాలో ప్రపంచ నాయకులు, వ్యాపారవేత్తలు, టెక్ నిపుణులు, కళాకారులు చోటు సంపాదించారు. లీడర్స్ జాబితాలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా ప్రెసిడెంట్ షీ జిన్‌పింగ్, న్యూయార్క్ యువ మేయర్ జోహ్రాన్ మమ్దానీతో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఉన్నారు. భారత ప్రధాని మోడీకి మాత్రం ఈ జాబితాలో స్థానం దక్కకపోవడం గమనార్హం. అయితే ముగ్గురు భారతీయులు ఈ జాబితాలో చోటు

-మిగతా 2 లో

# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

> బిల్లుకు అనుకూలంగా 298...
> వ్యతిరేకంగా 230 ఓట్లు..

### 131వ రాజ్యాంగ సవరణ
### బిల్లుకు దక్కని ఆమోదం

- మిగిలిన రెండు బిల్లులు ఉపసంహరణ
- రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు
- ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి
- ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం

న్యూఢిల్లీ, సామాజిక తెలంగాణ

మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మూడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది.

-మిగతా 2లో





### కాంగ్రెస్ నేత రాహుల్
## గాంధీకి షాక్..

- రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వం
- బ్రిటన్ పౌరసత్వం కలిగి ఉన్నట్లు ఆరోపణలు
- ద్వంద్వ పౌరసత్వంపై విచారణకు అలహాబాద్ హైకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి యూపీలోని అలహాబాద్ హైకోర్టు షాకిచ్చింది. ఆయనపై వచ్చిన ద్వంద్వ పౌరసత్వం ఆరోపణలపై విచారణ జరపాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. లేదా ఈ అంశాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థలకైనా అప్పగించాలని సూచించింది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన లక్నో బెంచ్ శుక్రవారం ఈ అంశంపై ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై విచారణకు యూపీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వం కలిగి ఉన్నాడని ఆరోపణలున్నాయి. దీనిపై గత ఏడాది డిసెంబర్ 17న రాయ్‌బరేలిలోని ఎంపీ, ఎమ్మెల్యే స్పెషల్ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను కోర్టు లక్నో కోర్టుకు

-మిగతా 2 లో

### రాహుల్ నేతృత్వంలో విపక్షాలు
## ఐక్యత చాటాయి

- జాతీయ విపత్తును నివారించిన రోజు
- ఇందుకు సహకరించిన విపక్ష నేతలకు కృతజ్ఞతలు
- ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ,సామాజిక తెలంగాణ

ఇవాళ జాతీయ విపత్తును నివారించిన రోజు అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య శక్తులు, ప్రతిపక్షాలు కలిసి జాతీయ విపత్తును నివారించాయన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జాతీయ విపత్తును అడ్డుకున్నారు. దేశ చరిత్రలో సువర్ణదినంగా ఇవాళ గుర్తుండిపోతుంది. నల్ల బిల్లులను ఓడించేందుకు ఏకమైన మిత్రపక్షాల నేతలకు ధన్యవాదాలు అని రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. లోక్‌సభలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్

-మిగతా 2లో

### ప్రపంచానికి
## ఇరాన్ శుభవార్త

- హోర్ముజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన
- కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడి
- ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు
- దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు



టెహ్రాన్,

ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది.

-మిగతా 2 లో

## అంబానీని మించిన అదానీ

- ఆసియాలోనే టాప్ కుబేరుడిగా చోటు

2 లో




## ఆగని కేకేఆర్ ఓటముల పరంపర..



- గుజరాత్ హ్యాట్రిక్ విక్టరీ
- ఈ సీజన్‌లో ఐదో మ్యాచ్‌లో ఓడిన కోల్‌కతా
- అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్‌పై పరాభవం
- హ్యాట్రిక్ విక్టరీ నమోదు చేసిన గిల్ సేన

2

## కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి షాక్..

మొదటి తరువాయి

మార్చింది. ఈ పిటిషన్‌ను లక్నో కోర్టు డిస్మిస్ చేసింది. దీన్ని సవాలు చేస్తూ కర్ణాటక బీజేపీకి చెందిన నేత విఘ్నేశ్ శిశిర్.. అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాహుల్ ద్వంద్వ పౌరసత్వం కలిగి ఉన్నారని, అందువల్ల ఆయనపై అఫీషియల్ సీక్రెట్ యాక్ట్, ఫారెనర్స్ యాక్ట్, పాస్‌పోర్ట్ యాక్ట్ కింద బీఎన్ఎస్ ప్రకారం కేసులు నమోదు చేయాలని కోరారు. దీనిపై విచారించిన అలహాబాద్ హైకోర్టు తాజాగా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. రాహుల్‌పై కేసు నమోదు చేయాలని సూచించింది. రాహుల్ గాంధీపై బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి చాలాకాలంగా దీనిపై ఆరోపణలు చేస్తున్నారు. రాహుల్ గాంధీకి బ్రిటీష్ పౌరసత్వం ఉందన్నారు. అక్కడి ఒక కంపెనీలో ఆయన డైరెక్టర్‌గా ఉన్నట్లు కూడా సుబ్రహ్మణ్య స్వామి ఆరోపించారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో రాహుల్ గాంధీని బ్రిటీష్ పౌరుడిగా పేర్కొన్నట్లు స్వామి చెప్పారు. ఇలా ఇండియాలో ఉంటూ, మరో దేశంలో పౌరసత్వం కలిగి ఉండటం నేరమని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై కేంద్రానికి కూడా ఆయన లేఖ రాశారు.

## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

మొదటి తరువాయి

అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మ్యూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మ్యూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగను న్నాయని తెలిపారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా

మొదటి తరువాయి

పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ అపోహలు సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు. దక్షిణ భారతదేశానికి న్యాయం చెయ్యడమే మోదీ ఫార్ములా. న్యాయమా, అన్యాయమా అనే దానిపై చర్చకు సిద్ధమా? అసదుద్దీన్ హైబ్రిడ్ ఫార్ములా ఇది, రేవంత్ రెడ్డి ఫార్ములా కాదు. మజ్లిస్ పార్టీ మహిళ రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను కలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి లొంగిపోయి పనిచేస్తోంది. 360 మంది తెలంగాణ ఉద్యమకారులను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. తెలంగాణ చివరి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు. పార్లమెంట్లో బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ ఎంపీలే కారం పొట్లాలు, పెప్పర్ స్ప్రేలు కొట్టారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన తన వ్యాఖ్యలు తప్పు అయ్యాయని ఒప్పుకున్నారు. మహిళ రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు బిల్లును అడ్డుకునేవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారు. దక్షిణాది రాష్ట్రాలకు నరేంద్ర మోదీ న్యాయం చేస్తున్నారని అన్నారు.

## ఇరాన్‌తో ఒప్పందానికి దగ్గరలో ఉన్నాం

మొదటి తరువాయి

కోసం చర్చలు జరపాలని ఆయన యోచిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, సైనిక ప్రధానాధికారి డాన్ కైనెలకు ఇజ్రాయిల్-లెబనాన్ మధ్య శాశ్వత శాంతి సాధించేందుకు పని చేయాలని ట్రంప్ ఆదేశించినట్టు చెప్పాయి. ఇటు ఇరాన్ కూడా కాల్పుల విరమణను స్వాగతించింది. పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరిందని వివరించింది.

## ఆగని కేకేఆర్ ఓటముల పరంపర..

- -గుజరాత్ హ్యాట్రిక్ విక్టరీ
- -ఈ సీజన్‌లో ఐదో మ్యాచ్‌లో ఓడిన కోల్‌కతా
- -అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌పై పరాభవం
- -హ్యాట్రిక్ విక్టరీ నమోదు చేసిన గిల్ సేన



న్యూఢిల్లీ

ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఓటముల పరంపర కొనసాగుతోంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఒక్క గెలుపు కూడా లేని కేకేఆర్, మళ్లీ ఓడిపోయింది. కమ్ బ్యాక్ ఇవ్వాలని గట్టి సంకల్పంతో బరిలోకి దిగిన కోల్‌కతా గుజరాత్‌పై తేలిపోయింది. బౌలింగ్‌లో గట్టిపోటీ ఇచ్చి ఆఖరి ఓవర్ వరకూ మ్యాచ్‌ని తీసుకొచ్చింది. అయితే, చివరి ఓవర్‌లో గుజరాత్ విజయం సాధించడంతో కేకేఆర్ ఈ సీజన్‌లో ఐదో ఓటమిని ఎదుర్కొంది. ఈ విజయంతో గుజరాత్ హ్యాట్రిక్ విక్టరీ నమోదు చేసింది.అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ – కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి, బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ 20 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌట్ అయింది. ఒకానొక దశలో 200కు పైగా స్కోర్ చేసేలా కనిపించిన కోల్‌కతా ఆఖరి ఐదు ఓవర్లలో వరుస వికెట్లు కోల్పోయి 180 పరుగులకే పరిమితమైంది.హోం గ్రౌండ్‌లో ఈజీ టార్గెట్‌తో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్ జట్టు ఆరంభం నుంచి దూకుడుగానే ఆడింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బౌండరీల మోత మోగించగా, సాయి సుదర్శన్ కూడా ఫర్వాలేదు అనిపించాడు. ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు 57 పరుగులు జోడించారు. సాయి సుదర్శన్ 16 బంతుల్లో ఒక ఫోర్, రెండు సిక్సర్లతో 22 పరుగులు చేసి అవుటయ్యాడు. పవర్ ప్లేలో గుజరాత్ 71 పరుగులు బాదేసింది.జోస్ బట్లర్ కూడా 15 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 25 పరుగులు చేసి పెవిలియన్‌కు వెళ్లగా, వాషింగ్టన్ సుందర్ 13 బంతుల్లో 13 పరుగులు చేసి వికెట్ కోల్పోయాడు. సెంచరీకి అతి దగ్గర ఉన్న సమయంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అవుటయ్యాడు. 50 బంతులు ఆడిన గిల్ ఎనిమిది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 86 పరుగులు చేశాడు. ఆఖరి ఓవర్‌లో విజయానికి ఐదు పరుగులు కావాల్సిన సమయంలో 16 బంతుల్లో 19 పరుగులు చేసిన గ్లెన్ ఫిలిప్స్ అవుటయ్యాడు. ఆ తర్వాత షారూఖ్ ఖాన్, తెవాటియా మ్యాచ్‌ని ముగించారు. తెవాటియా 7, షారూఖ్ 3 పరుగులు చేయడంతో 19.4 ఓవర్లలో విజయం సాధించింది. ఈ విజయంతో గుజరాత్ హ్యాట్రిక్ విక్టరీ అందుకుంది.

# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

మొదటి తరువాయి

బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం.



లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

# రాహుల్ నేతృత్వంలో విపక్షాలు ఐక్యత చాటాయి

మొదటి తరువాయి

రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. విపక్ష నేతలందరూ ఏకమై ఒక 'జాతీయ విపత్తును' నివారించారని సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తన సందేశంలో ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావించారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చిరస్థాయిగా నిలిచిపోయే ఒక మరపురాని రోజని సీఎం అభివర్ణించారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడంపై రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతే ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. ఈ బిల్లులను 'నల్ల బిల్లులు'గా పేర్కొంటూ.. వీటిని ఓడించేందుకు కఠిన పరిస్థితుల్లోనూ సాహసంతో నిలబడినందుకు విపక్ష కూటమిలోని మిత్రపక్షాల నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోరాటంలో అండగా నిలిచిన దేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులందరినీ సీఎం రేవంత్ రెడ్డి పేరుపేరునా ప్రస్తావించారు. వీరిలో ఎం.కే. స్టాలిన్ తమిళనాడు, మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్, అఖిలేశ్ యాదవ్, ఉత్తర్ ప్రదేశ్ శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే (మహారాష్ట్ర), లాలు ప్రసాద్ యాదవ్ బిహార్ ,హేమంత్ సోరెన్ జార్ఖండ్, అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ వీరితో పాటు ఫరూఖ్ అబ్దుల్లా, నవీన్ పట్నాయక్, కమ్యూనిస్ట్ పార్టీల నాయకులకు కూడా ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రకటన జాతీయ రాజకీయాల్లో తెలంగాణ పోషిస్తున్న క్రియాశీలక పాత్రను స్పష్టం చేస్తోంది. ఈ బిల్లు వీగిపోవడం కేంద్ర ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బగా విపక్షాలు భావిస్తున్నాయి. దక్షిణాది నుంచి రేవంత్ రెడ్డి జాతీయ స్థాయి మిత్రపక్షల నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలన్నీ ఏకమవ్వడం శుభ పరిణామమని సీఎం అభిప్రాయపడ్డారు. ఇదిలావుంటే భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా.. ఢిల్లీలోని అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా సేవలందించారన్నారు. భారతదేశం గర్వించదగ్గ గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

మొదటి తరువాయి

మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని



తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళు తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

మొదటి తరువాయి

స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఏ విధంగానైతే పోరాటం చేశామో...అదే విధంగా పరిగిలో కూడా పోరాటం చేశానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తానని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో అన్నివర్గాలకు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో



సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ప్రతి కష్టాన్ని పాఠంగా భావిస్తూ.. సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ తన లక్ష్యమని.. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మారోజు వీరన్న అనుచరుల మద్దతు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. తమతో మారోజు వీరన్న అనుచరులు కలవటమంటే ఇక తమను ఆపే శక్తే లేదని పేర్కొన్నారు. ఏదైనా శని ఉంటే.. అది తొలగిపోవడం కోసమే తాను వారణాసి వెళ్లి పూజలు చేశానని ప్రస్తావించారు. తాను పెట్టే పార్టీ సక్సెస్ కావాలని కోరుకున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలు తనను కలిశారని.. పేర్లు మాత్రం తాను బయటకు చెప్పనని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్‌ను ముందుగా టార్గెట్ చేశానని తెలిపారు. తనను ఆ పార్టీ సస్పెండ్ చేసిందని కవిత ప్రస్తావించారు.

## అంబానీని మించిన అదానీ

### ఆసియాలోనే టాప్ కుబేరుడిగా చోటు



ముంబయి : అదానీ గ్రూపు చైర్మెన్ గౌతం అదానీ సంపదలో ముకేశ్ అంబానీని దాటేశారు. ఇటీవల అదానీ గ్రూప్ షేర్లు మార్కెట్‌లో దూసుకుపోవడంతో గౌతమ్ అదానీ తన చిరకాల ప్రత్యర్థి ముకేశ్ అంబానీని వెనక్కి నెట్టి ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా అవతరించారని బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ వెల్లడించింది. ఈ రిపోర్ట్ ప్రకారం.. అదానీ నికర విలువ 92.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.5లక్షల కోట్లు)కు చేరుకోగా.. అంబానీ 90.8 బిలియన్ డాలర్ల (8.40 లక్షల కోట్లు)తో తర్వాతి స్థానానికి పడిపోయారు. కేవలం ఒక్క రోజులోనే అదానీ తన సంపదకు 3.56 బిలియన్లు (రూ.33వేల కోట్లు) జోడించుకోవడం గమనార్హం. అంతర్జాతీయంగా అదానీ ర్యాంక్ 19గా, అంబానీ ర్యాంక్ 20గా ఉంది. టాప్ 500లో 23 మంది భారతీయ పెట్టుబడిదారులున్నారు. అధిక ధరలతో సామాన్యుడి జేబు ఖాళీ అవుతున్న వేళ.. బిలియనీర్ల ఆస్తుల పెరుగు దలపై జరుగుతున్న చర్చ ఆర్థిక నిపుణుల్లో ఆలోచన రేకెత్తిస్తోంది. పెరుగు తున్న ద్రవ్యోల్బణం, చమురు ధరల అస్థిరత, తగ్గుతున్న కొనుగోలు శక్తి కారణంగా సామాన్యుల పొదుపు హరించుకుపోతోంది. ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్న తరుణంలో సగటు భారతీయుడి వాస్తవ ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో వృద్ధి చెందకపోవడం గమ నార్హం.ఈ ఏడాదిలో ఇప్పటి వరకు అదానీ సంపద 8.1 బిలియన్ డాలర్లు పెంచుకున్నారు. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ 20 కుబేరులలో ఏడుగురు నష్టాలను చవి చూశారు. అంబానీ సంపద కూడా 16.9 బిలియన్ డాలర్ల మేర తగ్గింది. అయినప్పటికీ వీరిద్దరి మధ్య ఉన్న పోటీ కేవలం 1.8 బిలియన్లకే పరిమితమైంది. స్టాక్ మార్కెట్ ఒడిదు డుకులపై ఆధారపడి సాగే ఈ నంబర్ వన్ పోరులో సామాన్యుల భాగ స్వామ్యం మాత్రం వరుస నష్టాలతో ఆందోళకరంగా ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందని ఒకవైపు గణాంకాలు చెబుతున్నప్పటికీ ఆ సంపద కేవలం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందనే ఆందోళన ఆర్థిక నిపుణుల్లో వ్యక్తమవుతోంది. అదానీ, అంబానీల మధ్య సాగుతున్న ఈ సంపద యుద్ధం అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్టను పెంచుతు న్నట్లు కనిపిస్తు న్నప్ప టికీ, క్షేత్రస్థాయిలో సామాన్యుడి కష్టాలు, ఆదాయ అసమానతలు మాత్రం ఇంకా సవాలుగానే మిగిలి ఉన్నాయి. ఈ సంపద కేంద్రీకరణ సంకేతాలు భవిష్యత్తులో సామాజిక, ఆర్థిక అంతరాలను పెంచుతాయనేది సుస్పష్టం.

## 'టైమ్' ప్రభావశీలుల జాబితా విడుదల

మొదటి తరువాయి


మ్యాగజైన్ 2026 ఏడాదికి గానూ 'టైమ్ 100 ప్రభావశీలుల జాబితా'ను విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రపంచ రాజకీయాలు, వ్యాపారాలు, సాంకేతికత, కళలు, సామాజిక రంగాల్లో ప్రభావం చూపిన వంద మంది ప్రముఖుల పేర్లు ఉన్నాయి.

కనిపించని మోడీ పేరు

ఈ జాబితాలో భారత ప్రధాని మోడీ పేరు కనిపించలేదు. అయితే పొరుగుదేశాలైన నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రెహ్మాన్‌లు ఈ జాబితాలో పేర్లు సంపాదించారు. న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ వంటి నాయకులు చోటు సంపాదించారు. ట్రంప్, జిన్‌పింగ్‌లతో పాటు ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, క్యాథలిక్ చర్చ్ హెడ్ పోప్ లియో 14, కెనడా ప్రధాని మార్క్ కార్నీ, మెక్సికో ప్రెసిడెంట్ క్లాడి యా షీన్‌బామ్, జపాన్ ప్రధాని సనై తకైచీ, కాలిఫోర్నియా గవర్నర్ గవీన్ న్యూసామ్, యూఎస్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, యూఎస్ సెనెటర్ మార్క్ కెల్లీ వంటి నాయకులు ఈ ప్రభావశీలుల జాబితాలో ఉన్నారు.

# ఇందిరమ్మ కాలనీ నుంచి తమ భూమిని తొలగించాలి

**-బిసబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియాకు వినతి పత్రం అందజేత.**



**ఆర్మూర్,ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ):** ఆలూర్ మండల కేంద్రంలోని సరస్వతి నగర్ కాలనీ స్థలం పట్టా భూమిగా ఉన్న రికార్డులలో ప్రభుత్వ భూమిగా నమోదైనందున విచారణ జరిపి సరి చేయాలని సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియాకు సరస్వతి నగర్ కాలనీవాసులు వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్మూర్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఆలూర్ లోని సరస్వతి నగర్ కాలనీవాసులు శుక్రవారం ఇంటికొకరు చొప్పున తరలివచ్చారు.ఈ సందర్భంగా వారు సబ్ కలెక్టర్ తో మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ పక్కన గల సరస్వతి నగర్ కు చెందిన సర్వేనెంబర్ 113/అ,113/ఆ,113/ఇ, 113/ఈ,113/ఉ,113/ఊ,111/బు లోని పట్టా భూములు తమ కాలనీకి సంబంధించినవని చెప్పారు. ఈ భూములలో తాము గత 15 సంవత్సరాల నుంచి ఇండ్లను నిర్మించుకొని నివసిస్తున్నామని తెలిపారు. తమ పట్టా భూమికి చెందిన ఒక సర్వే నెంబర్ ను ఇందిరమ్మ కాలనీకి చెందిన సర్వే నెంబర్ లో కలిపి పిఓపిగా నమోదు చేశారన్నారు.అనేక సంవత్సరాల నుంచి తాము ఉంటున్న పట్టా భూములను ఇందిరమ్మ కాలనీ భూమి కింద తప్పుగా నమోదు చేసినందున ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. విచారణ జరిపించి తమ కాలనీకి చెందిన స్థలాన్ని తిరిగి పట్టా భూమిగా నమోదు చేయాలని వారు కోరారు.వెంటనే సబ్ కలెక్టర్ స్పందించి తాహసిల్దార్ రమేష్ తో ఫోన్ లో మాట్లాడారు. వాస్తవ పరిస్థితులను విచారణ జరిపి పట్టా భూమి ఉన్నట్లయితే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఏలాంటి జాప్యం చేయకుండా త్వరితగతిన బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఇందులో సరస్వతి నగర్ కు చెందిన కాలనీవాసులు పాల్గొన్నారు.

# రేపు అదర్శ్ నగర్ కాలనీలో నగర సంకీర్తన




**జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతినిధి ఏప్రిల్ 17:** జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19న ఆదివారం ఉదయం 6 గంటలకు పట్టణంలోని అదర్శ్ నగర్ కాలనీలోని ఉద్యాన వనంలో 203వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ బాధ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల ప్రార్థన, కీర్తనలతో శోభాయమనంగా కొనసాగనుందని తెలిపారు. తదనంతరం గోల్డెన్ టెంపుల్ హైదరాబాద్ బాధ్యుల ద్వారా సత్సంగ ప్రవచనం, నరసింహ ఆరతి, ప్రసాద వితరణ ఉంటుందని వివరించారు. అదే విధంగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 7గంటలకు 168వ పల్లె సంకీర్తన జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామం లోని ఆంజనేయ స్వామి మందిరం నుండి గ్రామమంతా తిరుగుతూ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని వివరించారు

# ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**




భువనగిరి ,17సామాజిక (తెలంగాణ)దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ,ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్క రించాలని,కోరుతూ తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ యాదాద్రి భువనగిరి,జిల్లా కమిటీ, ఆధ్వర్యంలో,ఆర్డీఓ కృష్ణ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు పి,రాధ మాట్లాడుతు రాష్ట్రంలో,ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘ కాలికంగా, అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి,కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు,పరిష్కారం అయ్యాయి.అయినప్పటికీ మిగతా,ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి.ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం,అమలుకు నోచుకోవడం లేదని అన్నారు.ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేసారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్క రించాలని,న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని అన్నారు. అదే విధంగా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు అమలు చేయాలనీ అన్నారు. ప్రధానంగా జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి.రిటైరైనఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి.హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి.సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్,విధానాన్ని పునరుద్ధరించాలి.2004 సెప్టెంబర్,1వ తేదీకి ముందు నియామకమైన,ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చేందుకు,ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు.ఆర్డీఓ కృష్ణ రెడ్డి,మాట్లాడుతు ఇట్టి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) నాయకులు పి,రాధ తహసిల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఆర్,ఉమా టీపీ యు ఎస్ జిల్లా అధ్యక్షురాలు,కె,శ్రీధర్ తపస్,స్టేట్ కన్వీనర్,పి ఇందుమతి తపస్,భువనగిరి పట్టణ అధ్యక్షురాలు,వనం వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు,పి,రవి కుమార్ తహసిల్దార్స్ అసోసియేషన్ జిల్లా,అధ్యక్షులు,ముఖ్య నాయకులు కోట్ల కళ్యాణ్ లోకేందర్ రెడ్డి,సైదా సాహెబ్, ప్రణయ్,మరియు గుర్రాల బాలకృష్ణ రాష్ట్ర కోశాధికారి జి పి ఓ ఎస్ అసోసియేషన్, కె,శ్రీనివాస్ జిపి ఓ అసోసి యేషన్ జిల్లా అధ్య క్షులు,బి కల్పన,టీ జి,ఆర్ ఎస్ నాయకులు ఇస్తారి,మల్లేష్ శ్యామలత,ఝాన్సీ సరస్వతి పాండు,వివేకా అనిల్ నవీన్ భాను,రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టిపిపి ఆధ్వర్యంలో ఎల్కంటి గ్రామం లో ఉచిత వైద్యశిబిరం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, (సామాజిక తెలంగాణ):** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని ఎల్కంటి గ్రామంలో గల గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఈడి సిహెచ్ చిరంజీవి ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలని ఉన్నతాధికారుల సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దీని ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని, తద్వారా ముందస్తుగా వ్యాధి నివారణ చర్యలు చేపట్టవచ్చుని,గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డా. కె.పవన్ మాట్లాడుతూ ఈ వైద్యశిబిరంలో సుమారు 40 మంది వరకు వైద్యపరీక్షలు చేయించుకున్నారని, వారికి తగు విధంగా మందులు పంపిణి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణపై బీజేపీ ఎంపీ వ్యాఖ్యలు ఖండనీయము -జేకే ఉద్యమకారుల ఫోరం ఆగ్రహం



**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 17 ఏప్రిల్**
పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా బీజేపీకి చెందిన ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను జేకే ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు.14 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమం, 60 ఏళ్ల ప్రజల ఆకాంక్షలు, 1200 మంది విద్యార్థుల బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అవహేళన చేస్తూ, భారత్--పాకిస్తాన్ విభజనతో పోల్చడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిని తట్టుకోలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే గతంలో కూడా తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ నాయకులు పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ రేర్గానిసషన్ యాక్ట్ , 2014 సమయంలో తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం అన్యాయమని ఆరోపించారు .నిధుల కేటాయింపుల్లో కూడా తెలంగాణపై వివక్ష చూపుతున్నారని విమర్శిస్తూ, ఇలాంటి వ్యాఖ్యలు నిండు సభలో జరుగుతున్నప్పటికీ తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు స్పందించకపోవడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. అందువల్ల పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని జేకే ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి ఏప్రిల్ 17**
మొగుడంపల్లి మండలం గొడిగార్ పల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ నారాయణ మాతృమూర్తి మరణించిన విషయం తెలిసి శుక్రవారం రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో నాయకులు యస్.గోపాల్,జి.మల్లేశం,మల్ శెట్టి,పవన్ రాథోడ్, మేఘనాథ్,తదితరులు ఉన్నారు.

## పోషన్ అభియాన్ సరైన పోషణ ఆరోగ్య లెనిన్ నగర్ అంగన్వాడి కేంద్రంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న 9 వార్డు కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగంధర్.



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఈరోజు పోషన్ అభియాన్ సరైన పోషణ – ఆరోగ్య తెలంగాణ కార్యక్రమంలో భాగంగా లెనిన్ నగర్ మరియు ఇతర అంగన్వాడి కేంద్రంలో 9వ డివిజన్ చెందిన పలు అంగన్వాడీ టీచర్లు నిర్వహించిన పోషన్ అభియాన్ మరియు గాడ్యుయేషన్ ఫర్ చిల్డ్రన్ కార్యక్రమంలో, ఈరోజు ముఖ్య అతిథిగా 9వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగేందర్ పాల్గొనడం జరిగింది .

## ఎన్ టి పి సి విశ్వభారతి విద్యా సంస్థల కు హైదరాబాదులో శిక్ష అవార్డు అందుకున్న విద్యా సంస్థల చైర్మన్ బంగారపు యాదగిరి గౌడ







ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఈరోజు హైదరాబాద్ నోవాటెల్ కన్వెన్షన్ లో శిక్ష ప్రోగ్రాంలో సౌత్ ఇండియా విభాగంలో ఎన్టిపిసి కి చెందిన విశ్వ భారతి కి జోనల్ అవార్డు రావడం గర్వకారణం శిక్ష అవార్డులను హైదరాబాదులో నోవాటెల్ హోటల్ లో విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ అవార్డును అందుకోవడం జరిగింది.

## చైర్ పర్సన్ ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



మందమర్రి ఏప్రిల్ 17: (సామాజిక తెలంగాణ):

క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్ దంపతులను మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.శుక్రవారం గద్దరాగడి లోని చైర్ పర్సన్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించి మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలలో పట్టణ ప్రజలు బిఆర్ఎస్ సిపిఐ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఇచ్చినప్పటికి మంత్రి వివేక్ కుట్రపూరితంగా వ్యవహరించి ఎన్నికలను జరుగకుండా అడ్డుకొని గొడవలు సృష్టించి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో పాటు బిఆర్ఎస్,సిపిఐ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి ఆదిలాబాద్ జైలులో పెట్టారని వారు మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల కమిషన్, హై కోర్ట్ ను బిఆర్ఎస్ పార్టీ ఆశ్రయించడంతో తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించగా బిఆర్ఎస్ సిపిఐ కూటమికి అధికారం దక్కిందన్నారు. క్యాతనపల్లి స్ఫూర్తితో త్వరలో జరుగనున్న ఎంపిటిసి,జడ్పీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మెజారిటీ స్థానాలు సాధించి జిల్లాలో గులాబీ జెండా ఎగురవేస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వేల్పుల మహేశ్వరి – సాగర్,కుమ్మరి రవళి,కాసిపేట అశోక్, బిఆర్ఎస్ నాయకులు జునేని నారాయణరావు, సిద్ధం వెంకటస్వామి, సుద్దుల నరేందర్,కుమ్మరి వినోద్,తదితరులు, పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలు ధరించి ఆర్డీవో ఆఫీస్ ముందు విశ్రాంతి ఉద్యోగుల నిరసన ప్రదర్శన

ఆర్మూర్,ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగులు జేఏసి పిలుపుమేరకు సంఘ భవనం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు పెన్షనర్స్ నల్లబ్యాడ్జిలు ధరించి తమ సమస్యలపై నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోహన్ రావు,ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల కు ఏలాంటి సౌకర్యాలు,సదుపాయాలు కల్పించడం లేదని అందుకు నల్లబడ్జీలతో నిరసన తెలుపుతున్నామన్నారు.

**మా అపరిష్కృత సమస్యలు..**

2 వ పీఆర్సీని 51% ఫిట్మెంట్ తో పెన్షనర్స్ అందరికీ వర్తించేటట్లు అమలు చేయాలని,పెన్షనర్స్ పెండింగ్ బిల్లులు ఒకేసారి చెల్లించాలని,పెన్షనర్స్ కు ఈహెచ్ఎస్ కార్డులు ఇస్తూ,హెల్త్ స్కీమును




వర్తింపజేస్తూ వెంటనే అమలు చేయాలని,సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను వెంటనే పునరుద్ధరించాలని, ప్రభుత్వం ముందున్న 63 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆర్మూర్ సబ్ కలెక్టర్ కు వినతిపత్రాము అందజేశారు. దశలవారీగా మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ కోశాధికారి నవజీవన్,గౌరవ అధ్యక్షులు



రాంరెడ్డి,జిల్లా కార్యదర్శి కరుణాసాగర్ రెడ్డి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుష్పకర్ రావు,ఆర్మూర్ యూనిట్ కార్యవర్గ సభ్యులు అసోసియేట్ అధ్యక్షులు గంగారెడ్డి,ఉపాధ్యక్షులు కోటేశ్వర్, సుధాకర్, సహాయ కార్యదర్శి గంగాధర్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరి నారాయణ,పబ్లిసిటీ సెక్రెటరీ జింధం నరహరి,జిల్లా కౌన్సిలర్లు ఎం.సి.ఓబన్న, భూమయ్య ,దశరధ్,ఆడిటర్స్ ముత్తెన్న,సుదర్శన్,గేమ్స్ సెక్రెటరీ కరాటే భోజన్న పెన్షనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ సభ్యురాలికి ఆరు లక్షల రూపాయల చెక్ అందజేత

**-సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి, ఎంపిడిఓ గ్యామా, రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటప్ప, రాష్ట్ర కన్వీనర్ చిన్నయ్య**




సామాజిక తెలంగాణ దోమ మండలం ఏప్రిల్17

దోమ మండల పరిధిలోని మల్లేపల్లి పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేసిన దోమ మండల కేంద్రానికి చెందిన డప్పు చిన్న భీమమ్మ ఇటీవల అనారోగ్య కారణంతో మరణించినందున టిఎస్ యుటిఎఫ్ తరఫున ఆరు లక్షల రూపాయల చెక్కును ముఖ్య అతిథులు మండల అభివృద్ధి అధికారి గ్యామా నాయక్, దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వికారాబాద్ జిల్లా ఇన్చార్జి వెంకటప్ప, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ చిన్నయ్యల చేతుల మీదుగా పంపిణి చేశారు. కీర్తిశేషులు భీమమ్మ 2003 సంవత్సరం నుండి యుటిఎఫ్ లో క్రియాశీలక సభ్యురాలుగా ఉంటూ సంఘ కార్యక్రమాల్లో సుమారుగ దశాబ్ద కాలం పనిచేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు వికారాబాద్ జిల్లా ఇన్చార్జి వెంకటప్ప మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన సంఘం ఉపాధ్యాయుల సమస్యలే కాక అన్ని వర్గాల కోసం ఆలోచించే ఏకైక సంఘం టీఎస్ యుటిఎఫ్



అన్నారు. రాష్ట్ర ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ చిన్నయ్య మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ అంటేనే హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించేటువంటి సంఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి ఎ.రాములు, మండల విద్యాధికారి వెంకట్, మల్లెపల్లి సర్పంచ్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బోయిని లక్ష్మయ్య, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జమున, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఎన్ మల్లేష్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మేఘ్య, జంగయ్య, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ రవికుమార్ స్థానిక పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు జిల్లా కార్యదర్శులు, మండల కార్యదర్శిలు, కార్యకర్తలు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, భీమమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపల్లి లో విద్యార్థులే ఉపాధ్యాయులు సందడిగా స్వయం పరిపాలన దినోత్సవం



మక్తల్ ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ)

మాగనూరు మండలం అమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు 1) కలెక్టర్ గా – కె స్వప్న 2) డీ ఈ ఓ – ప్రేజ్వాల్ 3) ఎం ఈ ఓ – ఎన్ వైష్ణవి 4) హెచ్ ఎమ్ – ఈశ్వర్ 5) పి టి – ఎం అనిల్ 6) అటెండర్ గా – గణేష్ వ్యవహరించారు ఉపాధ్యాయులుగా : అనిత మహేశ్వరి ఎన్ శ్రీవల్లి కే శ్రీవల్లి కెహారిక కె ప్రీతి పి నితిన్ జి నితిన్ బి రవితేజ ఎన్ విజయ్ శ్రీనిధి నవశ్రీ ఎన్ శ్రీహరి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీను సార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు ఉపాధ్యాయురాలు సల్లబాయి మేడం మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు జీవితంలో ఏమి కావాలో విద్యార్థి దశలోనే నిర్ణయించుకోవాలని తద్వారా అనుకున్నా లక్ష్యాన్ని సాధించవచ్చున్నారు తధానంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు

## జాతీయ స్థాయిలో మెరిసిన మిలీనియం స్కూల్ "శిక్ష అవార్డు" సొంతం




సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 17 ఏప్రిల్

ప్రసిద్ధ విద్యా సంస్థ లీడ్ నిర్వహించిన ప్రతిష్టాత్మక శిక్ష అవార్డ్స్ లో మిలీనియం స్కూల్ మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది. దేశవ్యాప్తంగా పలు పాఠశాలలను సమీక్షించి, కరికులంను అత్యుత్తమంగా అమలు చేసిన విద్యాసంస్థలకు అందజేసే ఈ అవార్డును మిలీనియం స్కూల్ సొంతం చేసుకుంది. ఈ అవార్డుల ప్రదానోత్సవం నోవోటల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ఈ విజయానికి స్కూల్ ప్రిన్సిపాల్స్, టీచర్లు, సిబ్బంది, విద్యార్థుల కృషే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి అంకితభావం, క్రమశిక్షణ, నాణ్యమైన బోధన విధానాల వల్లే ఈ గౌరవం సాధ్యమైందని తెలిపారు."మా మిలీనియం స్కూల్ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక విద్యా విధానాలను అమలు చేస్తూ ముందుకు సాగుతోంది. విద్యార్థులకు ఉత్తమమైన నేర్చుకునే వాతావరణాన్ని అందించడం మా లక్ష్యం" అని ఆయన అన్నారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని, నూతన బోధన విధానాలను అనుసరిస్తూ మిలీనియం స్కూల్ నిరంతరం ముందుకు సాగుతోంది. ఈ అవార్డు, స్కూల్ నాణ్యతకు మరియు బోధనలో ఉన్న ప్రతిభకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచింది.భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో విజయాలను సాధిస్తూ విద్యా రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని స్కూల్ యాజమాన్యం ఆకాంక్ష వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ వరుణ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో ఫిన్లాండ్ విద్యా విధానం

**-విద్యాసంస్థల చైర్మన్ భరద్వాజ నాయుడు..**



మందమర్రి ఏప్రిల్ 17: (సామాజిక తెలంగాణ): ప్రపంచీకరణ నేపథ్యంలో మారుతున్న విద్యావ్యవస్థ కనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఫిన్లాండ్ విద్యా విధానాన్ని రానున్న విద్యా సం,,లో గ్రీన్ వుడ్ పాఠశాలలో అమలు చేస్తున్నామని గ్రీన్ వుడ్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి.భరద్వాజ నాయుడు స్పష్టం చేశారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫిన్లాండ్ బృందం సభ్యులతో తల్లిదండ్రులకు ఓరియెంటేషన్ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి భరద్వాజ నాయుడు మాట్లాడారు. ఫిన్నిష్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్, గ్రీన్ వుడ్ పాఠశాల సంయుక్తంగా ఫిన్లాండ్ విద్యావిధానాన్ని 2026-27 సంవత్సరం నుండిప్రారంభిస్తున్నామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఎన్నో ఉద్యోగాలు కోల్పోతున్నప్పటికీ, స్కిల్స్ ఉన్న వారికి ఎటువంటి ఇబ్బంది లేదన్నారు.స్కిల్ లాబొరేటరీస్ ను పాఠశాలలో లో ఏర్పాటు చేస్తున్నామ న్నారు. విద్యార్థులకు కృత్యాధార బోధన ద్వారా మంచి విద్యను అందించేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.అనంతరం ఫిన్నిష్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ అకాడమిక్ హెడ్ లారా మరియా మాట్లాడుతూ పిల్లలకు తగినంత స్వేచ్ఛనివ్వాలని, ఆ స్వేచ్ఛ దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు. తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల సమిష్టి కృషి తో గొప్ప విజయాలు సాధించ వచ్చన్నారు.పాఠశాల యాజమాన్యం విశాలమైన తరగతి గదులు, ప్లే గ్రౌండ్ తో మంచి సౌకర్యాలు కల్పించారని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రాజేశ్వరి, Aఅకాడమిక్ అడ్వైజార్ డా,, మాధురి,ఎంజిఎం పవన్, ప్రిన్సిపాల్ చంద్ర మోహన్, హెడ్ మిస్ట్రెస్ క్రిస్టినా, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఎఓ కుద్దూస్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఖాబార్ధార్

**- బిడిసిసి ప్రధాన కార్యదర్శి పస్కా నరసయ్య..**



ఆర్మూర్,ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ): బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయాన్ని భారత్--పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ మాట్లాడటం తీవ్రంగా ఖండించదగినదని పస్క నర్సయ్య డిసిసి ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీపీ అన్నారు.ఇది తెలంగాణ ప్రజల భావోద్వేగాలను అవమానించడం మాత్రమే కాకుండా,ప్రజాస్వామ్య పోరాటాల చరిత్రను తక్కువ చేసి మాట్లాడటమే అవుతుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది దశాబ్దాల పాటు జరిగిన ప్రజా ఉద్యమాల ఫలితం. విద్యార్థులు,ఉద్యోగులు, రైతులు,ప్రజాసంఘాలు కలిసి చేసిన త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధ్యమైంది.ఈ చారిత్రక ఉద్యమాన్ని విభజనతో పోల్చడం తెలంగాణ ప్రజల త్యాగాలను అవమానించడం తప్ప మరొకటి కాదు.అన్నారు బీజేపీ కి ఇది మొదటి సారి కాదు సందర్భశీ వచ్చినప్పుడలా తెలంగాణా పైన విషం కక్కుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ ప్రజలపై పదేపదే విమర్శలు చేయడం ద్వారా భారతీయ జనతా పార్టీ నాయకులు రాజకీయ లాభాల కోసం ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.తెలంగాణ ఏర్పాటుకు పార్లమెంట్ ఆమోదం ఉంది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ ద్వారా రాష్ట్రం ఏర్పడింది. ప్రజాస్వామ్య విధానంలో ఏర్పడిన రాష్ట్రాన్ని అవమానించడం అంటే పార్లమెంట్‌ను,రాజ్యాంగాన్ని, ప్రజల నిర్ణయాన్ని అవమానించడం అవుతుంది. తెలంగాణ ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై క్షమాపణ చెప్పాలి ప్రాంతీయ భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఎవరైనా,ఎలాంటి వ్యాఖ్యలైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామని డిసిసి ప్రధాన కార్యదర్శి పస్కా నరసయ్య హెచ్చరించారు.

## కరీంనగర్ లో నీటి కోసం ప్రజల తిప్పలు

**-ఎండలు తీవ్రం కావడంతో ఎండుతున్న బోర్లు.**

**-ప్రతిరోజు నల్లానీరు ఇచ్చి ప్రజలను ఆదుకోవాలి. -సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు.**



(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామజిక తెలంగాణ పత్రిక) ఏప్రిల్-17 కరీంనగర్ నగరంలో నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నీటి బాధలు తీర్చాల్సిన మేయర్ ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు.ఎండాకాలం మొదలై తీవ్రంగా ఎండలు కొడుతున్న దృశ్య మానేరు డ్యామ్ లో నీటి కొరతతో చాలామంది నగర వాసుల బోర్లు ఎండిపోతున్నాయని,నగర పాలక సంస్థ ఇవ్వాల్సిన నల్లా నీరు రెండు రోజులకు ఒకసారి గంట కూడా ఇవ్వకపోవడం వల్ల, నగరములోని డ్యామును ఆనుకుని ఉన్న కోతిరాంపూర్,కట్టారాంపూర్ ,హనుమాన్ నగర్, తిరుమల నగర్, అలకాపురి, పోచమ్మ వీధి,లక్ష్మీ నగర్, గణేష్ నగర్,భగత్ నగర్,రామచంద్రాపూర్ కాలనీ, సప్తగిరి కాలనీలు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నాయని, నల్లా నీటిపై అధికారులతో రివ్యూ పెట్టి ఎక్కడెక్కడ నీటి అవసరాలు ఉన్నాయో పర్యవేక్షణ చేపించి నల్లా నీరు ఇవ్వాలని,వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మానేర్ డ్యామ్ కు ఆనుకుని ఉన్న ఇలాంటి కాలనీలే ఇంత ఇబ్బంది ఎదుర్కొంటున్నాయి అంటే నగరం మొత్తం ఏ విధంగా నీటి కష్టాలు ఎదుర్కొంటుందో అర్థం అవుతుందన్నారు.ఎండలు తీవ్రంగా ఉండడంతో నీటి వాడకం ఎక్కువ అవుతుందని ఇప్పుడే ఇలాగే ఉంటే మే నెలలో పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.మానేర్ డ్యామ్ కు మిడ్ మానేరు నుండి ఐదు టీఎంసీల నీరు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తెప్పించుటకు నగరపాలక సంస్థ మేయర్ ప్రయత్నం చేయాలన్నారు.వెంటనే నగర మేయర్ నల్లా నీటిని ప్రతి ఇంటికి ప్రతిరోజు కనీసం ఒక గంట వచ్చేటట్లు ప్రణాళిక చేయాలని, లేనిపక్షంలో నగర వాసులు తిరుగుబాటు చేస్తారని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

## శాలిగౌరారం నుండి అమ్మనబోల్ రహదారి విస్తరణ కు 45.60 కోట్ల నిధులు మంజూరు

**-కృతజ్ఞత గా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి క్షీరాభిషేకం**



శాలిగౌరారం ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ):- శాలిగౌరారం మండల కేంద్రం నుండి బైరవునిబండ మీదుగా అమ్మనబోలు వరకు 16.2 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 45.60 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సీ ఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే మందుల సామేల్,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమం లో శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి,వైస్ చైర్మన్ నరిగే నర్సింహ,పిఎస్ఎస్సి మాజీ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ దండ అశోక్ రెడ్డి,బండపల్లి కొమరయ్య,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు నరిగే యాదయ్య,కట్టంగూరు సురేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్,ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోడ అరుణ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రకంటి యాదయ్య,చెరుకు జానీ,కర్నాటి కృష్ణ,నరిగే శంబయ్య,అయితగోని లక్ష్మయ్య,బాషా తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలి

**- లేనిపక్షంలో ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెప్తాం**

**-లొడంగి మహేష్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు శాలిగౌరారం**



శాలిగౌరారం, ఏప్రిల్ 17, (సామాజిక తెలంగాణ) తెలంగాణ ఏర్పాటును భారత్ పాక్ విభజనతో పోల్చిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు తెలంగాణ అమరవీరుల త్యాగాలను,తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచేలా ఉన్నాయని,ఆ వ్యాఖ్యలపట్ల ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు లొడంగి మహేష్ తీవ్రంగా కండించారు.శుక్రవారం మహేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 60 ఏండ్లగా అవిరామంగా,సుధీర్ఘ పోరాటం ద్వారా దాదాపు 1200 మంది విద్యార్థుల బలిదానాలతో సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని మత విద్వేషాల కారణంగా జరిగిన దేశ విభజనతో పోల్చడం బిజెపి అజ్ఞానం,విద్వేషపూరిత వైఖరికి నిదర్శమని మండిపడ్డారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్రం పట్ల అవమానించేలా మాట్లాడుతుంటే,అదే సభలో ఉన్న బిజెపి ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం పట్ల కనీస అవగాహన లేని అజ్ఞాని తేజస్వి సూర్య వెంటనే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## మా కుటుంబాలను ఆదుకోండి మాకిరాయి ఇంట్లో కాళ్లు సాపుతే బోళ్లు తాకుతాయి

**- మహంకాళి స్వామి మేయర్ కి మంద కొమురమ్మ కాలనీవాసుల విజ్ఞప్తి**



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ పక్కన జరుగుతున్న మంద కొమరమ్మ కాలనీ దీక్షలు ఏడవ రోజుకు చేరుకోగా కాలనీవాసులు అందరు కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకొని మేయర్ మహంకాళి స్వామి గారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడంతో దానికి మేయర్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నెల నెల కిరాయి కట్టలేక, చిన్నపాటి గదిలో పెద్ద కుటుంబంతో నానా అవస్థలు పడుతున్నామని మమ్మల్ని ఆదుకోండి అని కాలనీవాసులు మేయర్ గారికి విన్నవించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మంద రవికుమార్, కర్నూరి ధర్మేందర్, పల్లె బాపు మాదిగ, రాసపల్లి రవికుమార్, కొండ్రా అరుణ, అంబాలా అర్చన, మచ్చ సుజాత, రొంటాల రాధా, కాజీపేట రాజయ్య, కాజీపేట సదానందం, మైస రవీందర్,ఆవునూరి గౌరి, మడిపల్లి దశరథం, కాంపెల్లి శ్రీనివాస్, మాతంగి కుమార్, రాచర్ల రాజేశం,మారుమూల కుమార్, పుల్లూరి కొమురయ్య, ఈర్ల రవి, రామంచ సరోజన, ములుగురు పోచమ్మ, సాతురి కృష్ణ, కనకం సుగుణ, శ్యాం కుమార్, రాజ్ కుమార్ జీడి శ్రీనివాస్ సుజాత అంజలి నరసమ్మ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సింగరేణి ఏరియా హాస్పిటల్ లో క్యాత్ ల్యాబ్‌పనులు పరిశీలించిన జిఎం లలిత్ కుమార్.



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్ గోదావరిఖని సింగరేణి ఏరియా ఆస్పటల్ లో కార్మికులకు సౌకర్యం అత్యున్నత ప్రమాదాలతో నిర్మిస్తున్న క్యాత్ ల్యాబ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి కార్మికులకు అందుబాటులోకి తీసుకు రావాలని తగు మార్పులు చేర్పులు సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం చంద్రశేఖర్ సీఎంవో డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ డాక్టర్ అంబేద్కర్ డాక్టర్ బాలకోటయ్య సివిల్ డీజిఎం వరప్రసాద్ ఫారెస్ట్ డి జి ఎం కర్ణ హాస్పిటల్ చైర్మన్ బంగారి స్వామి జి రామకృష్ణ తో పాటు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు

## దేవరకొండ ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న టీఎన్జీవో ఉద్యోగుల సంఘం





దేవరకొండ /సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 17,

దేవరకొండ పట్టణం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డికి శుక్రవారం టీ ఈ జె ఏ సీ ఆదేశాల మేరకు దేవరకొండ డివిజన్ టీఎన్జీవో ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు డి రుణాదేవి ఆధ్వర్యంలో వివిధ కార్యాలయాల సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్జీవో అధ్యక్షురాలు డి రుణాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం మాకు ఇవ్వవలసిన పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని,పి ఆర్ సి ని కూడా త్వరలో అందించాలని ఆమె అన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని, మేము 62 డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచామని,ఆ డిమాండ్లను పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకొని వాటిని కూడా అమలుపచాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో సెక్రెటరీ జంగయ్య ట్రెజరర్ నాగరాజు నాలుగవ తరగతి సిబ్బంది అంగన్వాడి సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఇతర కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక రాజకీయ సామాజిక వనరుల పంపకంలో అత్యంత వెనుకబడిన కులాలకు ప్రాధాన్యతనివ్వాలి - కే ఎన్ పి ఎస్



మక్తల్ ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టడం ఫలితాలను విడుదల చేయడం అభినందనీయమైన విషయమని కుల నిర్మూలనా పోరాట సమితి ఒక ప్రకటనలో పేర్కొంది నఫ్రత్ చోడో భారత్ జోడో యాత్రను రాహుల్ గాంధీ గారు కొనసాగించిన సందర్భంలో కుల నిర్మూలన పోరాట సమితి నుండి జనాభా గణనలో కులగణన విషయములో మీ పార్టీ స్టాండ్ తెలియజేయాలని వారికి విజ్ఞప్తి లేఖను ఇవ్వడం జరిగింది ఆ సందర్భంగా మహబూబ్ నగర్ లో జరిగిన బహిరంగ సభలో జనాభా గణనలో కుల గణనను( ముఖ్యంగా బీసీ గణనను ) చేస్తామని వారు హామీ ఇచ్చారు దానిని అనుసరించి ప్రస్తుతం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ( రేవంత్ రెడ్డి ప్రభుత్వం) తెలంగాణ రాష్ట్రంలో జనాభాలో ఆయాకులాల లెక్కలు తేల్చడం ( చిన్నపాటి పొరపాట్లు ఉన్నప్పటికీ) అభినందనీయ విషయమని వారు పేర్కొన్నారు అయితే ఇకనుంచి ఆర్థిక ( బడ్జెట్ విషయంలో) రాజకీయ వనరుల పంపిణీల విషయంలో ఆయా కులాల అనుసారంగా పంపకాలు చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అత్యంత వెనుకబడిన కులాలకు వర్గాలకు సమూహాలకు ప్రాధాన్యత నిచ్చే విధంగా విధానాలను రూపొందించాలని దాని ద్వారా వెనుకబడిన కులాల సమూహాల అభివృద్ధికి పాటుపడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణలో ఉన్న వనరులను మొత్తం కొన్ని కులాలు మాత్రమే అనుభవించడం జరుగుతున్నదని దానికి అడ్డుకట్ట వేసి అత్యంత వెనుకబడిన అణిచివేతకు గురైన కులాలను అభివృద్ధి పరచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు పీడిత కులాలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి చెందుతుందనే స్పృహతో ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు లింగన్న కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు కొలిమి రాములు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## దళిత రత్న అవార్డు గ్రహీత శ్ జిలుకర కృష్ణాకర్ ను ఘనంగా సన్మానించిన భవనీయుల బైండ్ల సంఘం



బషీర్ బాగ్, ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ) :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమ కళాకారుడు జిలకర కృష్ణకర్ కి ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు ప్రధానం చేశారు. అంబేద్కర్ ఆశయాలను సమాజంలో విస్తరించడంలో ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవం దక్కింది. సందర్భంగా జనగామ జిల్లా కొడకండ్ల మండలం పాకాల గ్రామ భవనీయుల బైండ్ల సంఘం ఆధ్వర్యంలో జిలుకర కిరణ్, జిలుకర సోమయ్య, జిలుకర కృష్ణకర్, జిలుకర రామ నరసయ్య, జలుకర యాక సామి, జిలుకర మహేందర్, జిలుకర శీను లు ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు జిలుకర కిరణ్ మాట్లాడుతూ జిలుకర కృష్ణాకర్ కు దళిత రత్న అవార్డు రావడం సంతోషకరం అన్నారు. జయంతి ఉత్సవ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి

**-ప్రతి నివాస ప్రాంతానికి శుద్ధి జలాలు సరఫరా జరగాలి**

**- అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి**



ఆర్మూర్,ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ):

వేసవి సీజన్ దృష్ట్యా తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని డొంకేశ్వర్, నందిపేట్,మాక్లూర్,ఆలూర్, ఆర్మూర్ మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు,ఎంపీఓ లు, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులతో కలెక్టర్ మంచినీటి సరఫరా తీరుతెన్నులపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలంలోని ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు,చేపట్టాల్సి ఉన్న మరమ్మతు పనులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.గత ఏడాది వేసవిలో ఏయే ప్రాంతాలలో దాహార్తి సమస్యలు ఉత్పన్నం అయ్యాయని ఆరా తీశారు. ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల సరిపడా వర్షాలు కురిసే అవకాశాలు లేవని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నందున,తాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు.చుక్క నీరు కూడా వృథా కాకుండా చూడాలని,చివరి ప్రాంతాలు, ఎత్తైన ప్రదేశాలలోని నివాసాలకు సైతం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ముందుగానే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని, సకాలంలో పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని అన్నారు.ఈ వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి నెలకొనకుండా అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా మంచినీటి కోసం ప్రజలు నిరసనకు దిగితే సంబంధిత ఎంపీడీఓలను బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని,ప్రతి గ్రామంలో,మున్సిపల్ వార్డులలో ప్రజల అవసరాలకు సరిపడా పూర్తి స్థాయిలో రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు.చేతి పంపులు,బోరు బావులకు తక్షణమే ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థకు ఆటంకం కలిగేలా పైప్ లైన్లను ధ్వంసం చేయడం,వాల్వ్ లకు నష్టం చేకూర్చే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని,అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని,ఎంపీఓలు, ఏఈలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ రాజేందర్,డీపీఓ శ్రీనివాస్ రావు,ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వర్, మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్, నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈలు,ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా హాస్పిటల్ లో డ్రెస్ కోడ్ పాటించని సింగరేణి యాజమాన్యం సింగరేణి హాస్పిటల్ లో వెంటనే డ్రెస్ కోడ్ ను అమలు చేయాలి

**-సింగరేణి ఏరియా హాస్పిటల్ లో డ్రెస్ కోడ్ లేక పేషెంట్లు ఎవరు డాక్టర్లు ఎవరు నర్సులు ఎవరు వార్డ్ బాయ్ ఎవరు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి**





ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లోని పేషెంట్లకు ఒకే రకమైన డ్రెస్ కోడ్ లేకపోవడం వలన ఎవరు పేషెంట్స్ ఎవరు వారి బంధువులు అనే సమస్యలు తలెత్తుతున్నాయి హాస్పిటల్ లో మూడు రోజుల క్రితం యువత గంజాయి మత్తులో ఉండి సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసి అక్కడ ఉన్న సిబ్బందిపై ఇష్టం వచ్చినట్టుగా దుష్పాశలతో హాస్పటల్ సిబ్బందిని బెదిరించిన సంఘటనను ఉన్నాయి. అంతేకాకుండా ఎలాంటి సమయపాలన లేకుండా ఎవరి ఇష్టం వచ్చినట్టుగా వారు పేషంట్ల దగ్గరికి వెళ్తూ ఇన్ఫెక్షన్స్ వచ్చే విధంగా గంటల తరబడి వారి దగ్గర కూర్చొని ఇతర పేషంట్లకు కూడా ఇబ్బంది కలిగే విధంగా మరియు హాస్పటల్స్ సిబ్బందినీ ఇబ్బందులకు చేస్తున్నటువంటి ఘటన ఎన్నో ఈ మధ్య కాలంలో జరుగుతున్నవి . కార్పొరేట్ తరహాలో మన సింగరేణి యాజమాన్యం సింగరేణి ఏరియా ఆస్పత్రిని తీర్చిదిద్దాలని ఆలోచిస్తున్న తరుణంలో హాస్పిటల్లో పనిచేసే ప్రతి ఒక్కరికి వార్డు బాయ్ నుండి మొదలుకుంటే డాక్టర్లు . స్లీపర్లు ప్రతి ఒక్కరికి ఒక డ్రెస్ కోడ్ మరియు హాస్పటల్ సిబ్బంది కి ఉండుడే కాకుండా ఇన్ పేషెంట్ అందరికీ కూడా డ్రెస్ కోడ్ అమలు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.. ఎవరి వృత్తిని వారు గౌరవిస్తూ వచ్చే పేషెంట్లు కూడా యూనిఫామ్ వేసుకుంటే బాగుంటుంది అని దానివల్ల ఇతరులకు కూడా ఇబ్బంది కలగకుండా ఉంటుందని వారిని గుర్తించే విధంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. కానీ సింగరేణి ఏరియా ఆస్పత్రిలో విచ్చలవిడిగా ఎవరు డ్రెస్ కోడ్ వేసుకోకపోవడం వలన ఎవరు డాక్టరు ఎవరు పేషెంట్ ఎవరు వార్డ్ బాయిలు అని తెలియలేక అక్కడికి వచ్చే ప్రజలు రోగులకు బంధువులు ఇబ్బందిగా ఏర్పడుతుంది కావున వెంటనే సింగరేణి యాజమాన్యం గోదావరిఖని సింగరేణి హాస్పిటల్ లోనీ పేషెంట్లకు అందులో పనిచేసే ప్రతి పేషెంట్ కు డ్రెస్ వేసుకొని విధంగా అలవాటు పరచాలని కోరుకుంటూ హాస్పటల్ సిబ్బంది కి కూడా గౌరవం లభిస్తుందని సింగరేణి హాస్పిటల్ లో ఉన్న ప్రజలు విజిటర్స్ రోగుల బంధువులు తెలియజేస్తున్నారు.

## సౌత్ జోన్ ఫెస్టివల్‌లో సాయికిరణ్ ప్రతిభ,తెలుగు విశ్వవిద్యాలయంలో సత్కారం

**-సౌత్ జోన్ ఫెస్టివల్‌లో సాయికిరణ్ ప్రతిభకు ఘనంగా గుర్తింపు**









కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

సూరవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం థియేటర్ ఆర్ట్స్ విభాగంలో అభ్యసిస్తున్న విద్యార్థి బి. సాయికిరణ్ ప్రతిభతో మరోసారి గుర్తింపు పొందారు.గత సంవత్సరం డిసెంబర్‌లో చెన్నైలో నిర్వహించిన సౌత్ జోన్ ఫెస్టివల్ లో సాయికిరణ్ వన్ యాక్ట్ ప్లే, మైమ్, క్రియేటివిటీ కొరియోగ్రఫీ విభాగాల్లో పాల్గొన్నారు. అందులో వన్ యాక్ట్ ప్లేలో నాలుగో స్థానం సాధించగా, మైమ్‌లో ప్రధాన పాత్ర పోషించి నాలుగో స్థానం పొందారు.ఈ సందర్భంగా గురువారం రోజు సూరవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు చేతుల మీదుగా సాయికిరణ్ సర్టిఫికెట్లు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య నిత్యానందరావు,రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతు రావు, సినీ నటుడు ప్రదీప్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ కృపాకర్ పాల్గొన్నారు. విద్యార్థి సాయికిరణ్ సాధించిన విజయానికి విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు, వివిధ విభాగాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## అండర్ డ్రైనేజ్ ని శుభ్రం చేయించిన మున్సిపల్ సిబ్బంది .





జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి ఏప్రిల్ 17.

వార్డ్ నెంబర్ 2 వసుంధర కాలనీలో అండర్ డ్రైనేజీ రోడ్లపై పొంగి మహేంద్ర కాలనీ మరియు ఇతర కాలనీ ప్రజలకు డ్రైనేజీ మురికి వాటర్ తో అక్కడ ఉన్న మహేంద్ర కాలనీ వాసులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని రెండో వార్డు కౌన్సిలర్ సానియా ఖదీర్ మరియు జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ గారికి తెలపడం జరిగింది వారు వెంటనే స్పందించి అని టైగర్ ఇన్స్పెక్టర్ సంబంధించిన రాజ్ కుమార్ రవీందర్ రెడ్డి ల కు చెప్పడంతో పస్తాపూర్ జవాన్ అశోక్ మరియు శానిటేషన్ వర్కర్లతో ఇంటిముందు మూసి ఉంచిన మెయిన్ ఓల్ ను ఓపెన్ చేసి డ్రైనేజ్ వాటర్ రోడ్లపై రాకుండా శుభ్రం చేసినారు అందుకు కాలనీవాసులు జైరాబాద్ మున్సిపల్ కమిషనర్ గారికి మరియు రెండో వార్డు కౌన్సిలర్ సానియా ఖదీర్ గారికి మరియు మున్సిపల్ సిబ్బందకీ కృతజ్ఞతలు తెలిపారు.

# రెండవ విడత రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి**



మోతె సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 17 (ప్రతి నిది )ఆర్కే నాయక్

రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత రైతు భరోసా విడుదల చేసి 20 రోజుల్లోగా రెండవ విడత రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ 24 రోజులు అవుతున్న రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని ప్రభుత్వం తక్షణమే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మోతే మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఇప్పటికే యాసంగి సీజన్ ముగిసి, ఖరీఫ్ సీజన్ కూడా సమీపిస్తుందని వరి కోతలు మొదలై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొస్తున్నారని అయినా ప్రభుత్వం రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సూర్యాపేట జిల్లాలో అనేకమంది రైతాంగానికి మొదటి విడత అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుందని అన్నారు. ఖరీఫ్ సీజన్ లో రైతాంగానికి కావలసిన యూరియా, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతాంగానికి ఇవ్వాలన్నారు. ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి లిఫ్ట్ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో ఐకెపి కేంద్రాల్లో కాంటాలు సక్రమంగా కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ, బెరుకులు అనే సాకుతో రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండాఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. తెలంగాణ రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఎర్రబోయిన మల్సూర్ నాగం మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం, సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి మేకల ఉపేందర్ సిఐటియు సీనియర్ నాయకులు గుంట గాని ఏసు నాయకులు సోమగాని మల్లయ్య ఎడమ పద్మ కక్కిరేణి సత్యనారాయణ రాములు, మల్లయ్య, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

# అఖిలభారత అయ్యప్పదీక్ష ప్రచారసమితి ఆధ్వర్యంలో అన్నదానం





మోతె సామజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్17(ప్రతినిది )

ఆర్కేనాయక్ అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అమావాస్య రోజు న అన్నదాన కార్యక్రమం శుక్రవారం నాడు మోతె మండల కేద్రంలోనిర్వహించారు ఈ కార్యక్రమంలో గురుస్వామి కుంట్ల నారాయణరెడ్డి స్వామి బొక్క విరారెడ్డి స్వామి బొడ్డు శ్రీను స్వామి నాగేశ్వరావు స్వామి బొక్క ఉపేందర్ రెడ్డి స్వామి ఆర్కే నాయక్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ కార్యకర్త సర్దార్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**-తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా**



శివంపేట/సామాజిక తెలంగాణ

శివంపేట మండల కేంద్రంలో బిక్య తండా కు చెందిన సభావత్ సర్దార్ అనారోగ్యం కారణం వల్ల మృతి చెందడం జరిగింది ఆ విషయాన్ని తాండ వసుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ కార్యకర్త కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు10,000 వేల రూపాయలు అందజేశారు పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ ఆ కార్యకర్త కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ విజయ నాయక్ నాయక్ ఉపసర్పంచ్ సుమన్ నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ నాయక్. సురేష్ నాయక్ లాలూ నాయక్ రాజేందర్ నాయక్ తాండవాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పెండింగు కూలి డబ్బులు వెంటనే చెల్లించాలి



శివంపేట/సామాజిక తెలంగాణ

మే 17 ,18 న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి ఈరోజు శివంపేట మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం మాట్లాడుతూ మే 17 18న శివంపేటలో జరగబోయే తొమ్మిదవ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం కేంద్ర బిజెపి ప్రభుత్వం చట్టాన్ని స్కీమ్ గా మార్చడం వలన రెండు పూటలా ఫోటో విధానాన్ని తీసుకురావడం వలన ఉపాధి హామీ పథకం పూర్తిగా చాతికిల పడ్డదని అన్నారు . మెదక్ జిల్లాలో 4 లక్షల మందికి కూలీలుకు ఉపాధి హామీ పథకాన్ని వరం లాంటిదని నమ్ముకుని జీవిస్తున్నారు . ఈరోజు నోటికాడి బొక్కను లాక్కున్నట్టు ఉపాధి పథకాన్ని స్కీముగా మార్చి పేదలకు కూలీలకు దూరం చేసిందని అన్నారు. ఇప్పటికే మూడు నెలల ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పేదలకు సంక్షేమ పథకాల్లో మొండిచేయి చూపిస్తున్నారని అన్నారు పెన్షన్ పెంపు కొత్త పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్ల పథకం కౌలు రైతుల భరోసా పథకం మహిళలకు 2500 చేయూత పథకం డ్వాక్రా గ్రూప్ మహిళలకు పెండింగ్ ఇన్సూరెన్స్ డబ్బులు ఇలాంటి సమస్యలు జిల్లాలో అనేక భూ సమస్యలు ప్రతి సోమవారం కలెక్టర్ గారి గ్రీవెన్సల్లో 60% సమస్యలు భూ సమస్యలే వస్తున్నాయని అన్నారు కానీ. అధికారులు సమస్యలు పరిష్కరించడంలో విఫలమైతున్నారని మండిపడ్డారు . జిల్లాలోని పేద బడుగు బలహీన వర్గాల కార్మికకర్షగా సమస్యలపై ఈ జిల్లా మహాసభలు వేదిక కానుందని అన్నారు . ఈ వేదికలో జిల్లాలోని సమస్యలపై చర్చించి పోరాటాలకు ప్రణాళిక వేసుకోవడం జరుగుతుందని అన్నారు. కావున జిల్లాలోని ప్రతి గ్రామం నుండి జిల్లా మహాసభకు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి . వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కుమార్ వసంత రాములు నర్సింలు శంకర్ ప్రభాకర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# బగలాముఖీ అమ్మవారిని దర్శించుకున్న మాజీ డీజీపీ జితేంద్ర ప్రత్యేక స్వాగతం పలికిన ట్రస్టు సభ్యులు

**-తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా**

**-అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులు.**

**.-పబ్బ రమేష్ గుప్త కుటుంబసభ్యులు అన్నదానం.**



శివ్వంపేట/సామాజిక తెలంగాణ

అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం మాజీ డీజేపీ జీతేంద్ర సతిసమేతంగా తన కుటుంబసభ్యులతో కలిసి బగలాముఖీ అమ్మవారని దర్శించుకుని ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ డీజీపీ జితేంద్ర కుటుంబసభ్యులకు అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ ట్రస్టు సభ్యులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త నేతృత్వంలో ఘనంగా స్వాగతం పలికి పూలబొకేలను అందజేశారు.మాజీ డీజీపీ జితేంద్రకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ రంగ కృష్ణ, ఎస్ఐ మధుకర్ రెడ్డి పుష్పగుచ్చం అందజేసి పోలీస్ గౌరవ వందనం సమర్పించారు. ఈసందర్భంగా మాజీ డీజీపీ మాట్లాడుతూ శివ్వంపేటలో బగలాముఖీ అమ్మవారి శక్తిపీఠం ఎంతో బాగుందని, అమ్మవారి దర్శనభాగ్యం కోసం త్వరలో మళ్లీ ఒకసారి శివ్వంపేటకు తప్పకుండ వస్తామని ఆయన అన్నారు. అమ్మవారి భక్తులకు పబ్బ రమేష్ కుటుంబసభ్యులు అన్నదానం. అమావాస్య పర్వదినం సందర్భంగా బగలాముఖీ అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులందరికి బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త, స్వరూప దంపతులు,పబ్బ మహేష్ గుప్త, స్వాతి దంపతులు తమ స్వంతంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదానం నిర్వహించిన పబ్బ రమేష్ కుటుంబసభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ప్రతి నిత్యం ఉండాలని కోరుకుంటున్నట్లు అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ అన్నారు

# రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్ కేంద్రాలలో టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో

**-తహసిల్దార్ కి వినతి పత్రాలు అందజేత.**



శివ్వంపేట/సామాజిక తెలంగాణ

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) శివంపేట ఎం ఆర్ ఓ కు వినతి పత్రం ఇవ్వనైనది, ఈ కార్యక్రమంలో రామారావు టి పి యు ఎస్ రాష్ట్ర కార్యదర్శి),శేఖర్ తపస్ టి పి యు ఎస్ జిల్లా కార్యదర్శి,వెంకట్ రెడ్డి తపస్ టి పి యు ఎస్ డివిజన్ ఇంచార్జి, కొండల్ రెడ్డి తపస్ టి పి యు ఎస్ మండల అధ్యక్షులు, మల్లేశం టి పి యు ఎస్ మండల ప్రధాన కార్యదర్శి), టి పి యు ఎస్ సభ్యులు శ్రీనివాస్, అభిలాష్, అరుణ,రాజు, అర్చన,శివాజీ, గౌస్,తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా అక్రిడిటేషన్ సభ్యులుగా ఎనికైన జిల్లా టియుడబ్ల్యూజె



సామాజిక తెలంగాణ

అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ఎన్నికైయ్యారు. జిల్లా కలెక్టర్ పంపిన ప్రతిపాదనల మేరకు సమాచార శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజాస్ఫూర్తి ఎడిటర్ గా పని చేస్తున్న ఆయన జిల్లాలో చిన్న పత్రికల ప్రతినిధిగా ఆయన ఎన్నికయ్యారు. ఆయన తో పాటు యూనియన్ ప్రతినిధులు గా మోతె వెంకట్ రెడ్డి, రామారావు, బిగ్ పేపర్ ప్రతినిధి గా సునీల్, మీడియం పేపర్ ప్రతినిధిగా దిశ రవి, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు గా ప్రసాద్, భూపాల్ లు నియమితులైయ్యారు. త్వరలోనే సమావేశం నిర్వహించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిషన్ లు అందేలా చూస్తామామని వారు తెలిపారు.

# గుండె.. గుండె... గుండె...

సామాజిక తెలంగాణ

పుస్తకాలు చెబుతాయి వ్యాయామం చేయండి, కూరగాయలు తినండి, ఒత్తిడి తగ్గించుకోండి అని.

డాక్టర్లు చెబుతారు. నడవండి, నూనె తగ్గించండి, షుగర్ కంట్రోల్‌లో ఉంచండి అని.

ఇవి అన్నీ నిజమే.

కానీ ఒక ప్రశ్న వేసుకుందాం..

ఇన్ని తెలిసి కూడా ఎందుకు చాలా మందికి గుండె సమస్యలు వస్తున్నాయి

నడిచేవాళ్లకే హార్ట్ అటాక్ వస్తే, అసలు సమస్య నడకలో ఉందా... లేక మనసులో ఉందా

ఇక్కడే అసలు విషయం మొదలవుతుంది..

గుండె అనేది కేవలం రక్తం పంపే యంత్రం కాదు..

అది మన ఆలోచనలకు, ఒత్తిడికి, అణచుకున్న భావోద్వేగాలకు కూడా స్పందిస్తుంది. రోజూ 40 నిమిషాలు నడిచినా..

రోజూ గంటల తరబడి కోపం, అసూయ, భయం, బాధను లోపలే నొక్కిపెడితే ఆ నడక గుండెకు ఎంతవరకు ఉపయోగపడుతుంది

ఇప్పుడు నిజాయితీగా ఇంకొన్ని ప్రశ్నలు అడుగుదాం:

మీరు వ్యాయామం చేస్తారు... కానీ నిద్రపోయే ముందు ఫోన్ వదులుతారా

ఉప్పు తగ్గించారు... కానీ జీవితంలో బాధ్యతలు తగ్గాయా

షుగర్ కంట్రోల్‌లో ఉంది... కానీ కోపం కంట్రోల్‌లో ఉందా

రోజూ నడుస్తున్నారు... కానీ ఎప్పుడైనా మనసుతో మాట్లాడారా

ఇక్కడే గుండె బలహీనపడటం మొదలవుతుంది.

గుండెను బలంగా ఉంచేది కేవలం డైట్ కాదు.మన జీవనశైలి ం మన ఆలోచనల తీరు ం మన భావోద్వేగాల నిర్వహణ --- ఈ మూడు కలిసినప్పుడే నిజమైన ఫలితం వస్తుంది.

గుండె బలంగా ఉండాలంటే ఇంకొక ముఖ్యమైన పని చేయాలి: అన్నింటినీ మనసుకు తీసుకోకుండా ఉండటం. అవసరం లేని విషయాలకు హార్ట్ రేట్ పెరగనివ్వకపోవడం. ప్రతి మాటకీ స్పందించకుండా, కొన్నింటిని వదిలేయడం.

మన పెద్దలు అందుకే చెప్పారు:

'మనసు చల్లగా ఉంటే, శరీరం చల్లగా ఉంటుంది." ఇది మెడికల్ జర్నల్‌లో లేదు. కానీ జీవితంలో చాలా సార్లు నిజమైంది.

చివరిగా ఒక సింపుల్ టెస్ట్ వేసుకోండి:

మీరు రోజూ మీ గుండె కోసం ఏం చేస్తున్నారో కాదు...

మీ గుండెను బాధ పెట్టే పనులు ఏవి మానేశారో ఆలోచించండి.

నడక మొదలుపెట్టడం సులువు.

డైట్ మార్చుకోవడం సులువు.

కానీ... అనవసర టెన్షన్, పోలికలు, అహంకారం, ఎప్పుడూ గెలవాలనే ఆరాటం వదిలేయడం

ఇదే అసలు హార్ట్ ఎక్సర్‌సైజ్.

సారాంశంగా చెప్పాలంటే: గుండె బలంగా ఉండాలంటే... నడకతో పాటు నిశ్శబ్దం, డైట్‌తో పాటు దృష్టి, వ్యాయామంతో పాటు విడిచిపెట్టే గుణం కూడా కావాలి.

లేకపోతే... గుండె చాలా స్ట్రాంగ్‌గా కొట్టుకుంటుంది, కానీ ఎక్కువ కాలం కాదు.

ఆరోగ్యమే మహా భాగ్యం....

సి హెచ్ వి రామారావు,ఆకాంక్ష ఫౌండేషన్ ,హైదరాబాద్.

# పెండింగ్ డి.ఏలు, పీఆర్‌సీలు విడుదల చేయాలి

**-ఉద్యోగులు, ఉపాధ్యాయుల నిరసన**




జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలో మెట్టుపల్లి పట్టణంలోని రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న డి.ఏలు, పీఆర్‌సీలు విడుదల చేయాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీజేఏసీ నాయకులు, ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ, నర్సింగారావు, శ్రీనివాస్ రెడ్డి, సీర్నెంచ రవీందర్, జగన్, గంగా ప్రసాద్, మల్లేశం రాజేందర్, స్కైలాబ్, నవీన్, మనోజ్, కవిత, లతతో పాటు వివిధ శాఖల ఉద్యోగులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు సాంబారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల నిరసన

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17:బిసామాజిక తెలంగాణ.

టీజీఇజేఏసీ పిలుపుమేరకు కూకట్‌పల్లి మండల జేఏసీ ఆధ్వర్యంలో బిఉపాధ్యాయులు నేడు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేడిపల్లి లో భోజన విరామ సమయంలో సమావేశమై, అనంతరం కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ డిమాండ్లపై ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ నివేదికను తెప్పించి అందరికి అమోదయోగ్యమైన పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తదనంతరం డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం




సమర్పించారు.ఈ కార్యక్రమంలో PRTU మండల అధ్యక్షులు ఎం. వెంకట్,ప్రధాన కార్యదర్శి విఠ్ఠల్, TSUTF జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్,మండల అధ్యక్షులు బి. విఠల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, STU అధ్యక్షుడు జెడ్. రవీందర్, కృష్ణ గోపాల్, TSUTF గౌరవ అధ్యక్షులు మస్తాన్, కాంప్లెక్స్ కన్వీనర్లు రాజశేఖర్, రమేష్, రాధిక తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహణ

**- ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం -ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్**







నల్గొండ బ్యూరో ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ)

గోల్డెన్ అవర్ లో సహాయపడిన వారికి రహవీర్ పథకం ద్వారా నగదు బహుమతులతో ప్రోత్సాహం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఏఆర్సి ఫంక్షన్ హాల్‌లో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజలకు రోడ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో సుమారు 350 మంది మృతి చెందగా, వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించని వారేనని తెలిపారు. అవగాహన కార్యక్రమాల అనంతరం హెల్మెట్ లేనివారిపై జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. గత ఏడాది మిర్యాలగూడ డివిజన్‌లో 93 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. అలాగే ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే తక్షణమే 100 లేదా 108 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటను 'గోల్డెన్ అవర్' అని పిలుస్తారని, ఈ సమయంలో బాధితులకు తక్షణ వైద్యసేవలు అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహవీర్ పథకం ద్వారా మొదటిసారి రూ.25,000, రెండోసారి రూ.50,000, మూడోసారి రూ.1 లక్ష వరకు పరిహారం అందిస్తారని తెలిపారు. ఇటీవల జిల్లాలో వెంకన్నకు రూ.25 వేల పరిహారం అందిన విషయాన్ని కూడా వెల్లడించారు. రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే పోలీసులతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతున్నందున ట్రాఫిక్ సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు సహాయం అందించడంలో పోలీస్ కేసులు అవుతాయని భయపడుతున్న ప్రజలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని సూచించారు. మిర్యాలగూడ పట్టణంలోని హైవేల వెంట ఉన్న మద్యం దుకాణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మిర్యాలగూడలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడానికి తమ వంతు సహకారం అందిసామని తెలిపారు. హెల్మెట్ లేనివారికి జరిమానాలు విధించడం కంటే, హెల్మెట్ కొనుక్కొని వస్తేనే వాహనం ఇవ్వాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అవసరమని అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి ఇవ్వవలసిన ప్రథమ చికిత్స (ఖీఱతీర్ ాఱం) విధానాలను ప్రదర్శన ద్వారా చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం రోడ్డు భద్రతా నిబంధనలు పాటించే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, వన్ టౌన్ సీఐ నాగభూషన్, టూ టౌన్ సీఐ సోమనరసయ్య, రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరు సుధాబాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, ఆర్డీవో, ఆర్టీసీ డీఎం, వైద్యాధికారులు, డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నల్గొండ మహిళా డిగ్రీ కళాశాల లో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ )

టి . జి.ఈ.జె.ఏ.సి రాష్ట్ర కార్యవర్గం లో తీసుకున్న నిర్ణయం మేరకు జేఏసీ చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం, తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల ఆధ్వర్యంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండ లో ఉద్యోగులు ,అధ్యాపకులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సుంకరి రాజారామ్ మాట్లాడుతూ..తెలంగాణ రెండవ పిఆర్సి శివ శంకర్ కమిటీ నుంచి తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో అమలుచేయాలి. ఉద్యోగుల




ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలి. 13 వేల కోట్ల పైచిలుకు ఉన్న ఉద్యోగుల మరియు పెన్షనర్ల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సి పి ఎస్ రద్దుచేసి, ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేసారు

# రైస్ మిల్లర్లకు జిల్లా కలెక్టర్ కీలక ఆదేశం
# ఎలాంటి కొర్రీలు లేకుండా ధాన్యం దిగుమతి తీసుకోవాలి

**-శుక్రవారం కలెక్టర్ బి చంద్రశేఖర్ తన ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, ధాన్యం సేకరణ కు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించరైస్ మిల్లర్లకు జిల్లా కలెక్టర్ కీలక ఆదేశం..**





నల్గొండ బ్యూరో ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ)
శుక్రవారం కలెక్టర్ బి చంద్రశేఖర్ తన ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, ధాన్యం సేకరణ కు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు రబీ ధాన్యం పెద్ద ఎత్తున వస్తున్నందున రైస్ మిల్లర్లు జాప్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే అన్లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వివిధ కారణాలతో మిల్లుల వద్ద లారీలు అన్లోడ్ కాకుండా నిలిచిపోకూడదన్నారు. రబీ ధాన్యం సేకరణలో మిల్లర్లు రైతుల పక్షాన నిలబడి వారికున్న పూర్తి సామర్థ్యంతో వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు అన్లోడ్ చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, మరో 15 రోజుల్లో మరో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున మిల్లర్లు పూర్తి సామర్థ్యంతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తాలు, లారీలు తదితర కారణాలతో ఎలాంటి కొర్రీలు విధించకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి నోటిఫైడ్ లారీలను ఏర్పాటు చేయమని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను ఆదేశించారు. ఈ విషయంలో మిల్లర్లతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరించాలన్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు పూర్తిస్థాయిలో లారీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, బ్యాంకు గ్యారెంటీ, మిల్లర్ అగ్రిమెంటు సమర్పించని మిల్లర్లు తక్షణమే ఇవ్వాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో ఎట్టి పరిస్థితులలో రైతులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించవద్దని ఆయన తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తడవకుండా, పాడవకుండా ముందుగానే కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.
కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం లోడింగ్ లో ఒకే వెరైటీని మాత్రమే లోడ్ చేసి పంపించాలని, "ఏ" గ్రేడ్ ధాన్యంతో కామన్ వెరైటీలు కలిపి పంపించకూడదని చెప్పారు. ఇప్పటివరకు ఆయా మిల్లుల వారిగా దిగుమతి చేసుకున్న ధాన్యం వివరాలపై నివేదిక ఇవ్వాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని చెప్పారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, రబీ ధాన్యం సేకరణ పై మిల్లర్లకు పలు సూచనలు చేశారు. పౌరసరఫరాల జిల్లా అధికారులు వెంకటేశం, రామ్ పతి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్ ,జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు.

# కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న సుడా చైర్మన్



(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)ఏప్రిల్-17
సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబసమేతంగా వెళ్లి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఇటీవల సుడా చైర్మన్ కూతురు వివాహం జరిగిన విషయం తెలిసిందే నూతన వధూవరులతో కలిసి శుక్రవారం ఉదయం శ్రీవారిని ప్రోటోకాల్ బ్రేక్ దర్శనం చేసుకున్నారు. స్వామివారి దర్శనానంతరం,రంగనాయకుల మండపంలో వేదపండితులు నూతన వధూవరులను ఆశీర్వదించి,తీర్థప్రసాదాలు అందజేశారు.

# మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషక పక్వాడ కార్యక్రమం



సామాజిక తెలంగాణ దోమ మండలం ఏప్రిల్ 17
దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామపంచాయతీ పరిధిలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో పోషక పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో గ్యామ, సిడిపిఓ నెహ్రూనిషా బేగం, స్థానిక సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్, ఐసిడిసి సూపర్వైజర్ నరసమ్మ, స్థానిక పంచాయతీ కార్యదర్శి ముస్కు, రవీందర్ రెడ్డి, గోన్య నాయక్ తండా, కేశలమ్మ తండా, చెంచు కాలనీ అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్( డిటిఎఫ్)
# నూతన నారాయణపేట మండల కమిటీ ఎన్నిక



మక్తల్ ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ)
51% ఫిట్మెంట్తో (పి ఆర్ సి) ని వెంటనే ప్రకటించాలి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి ఇహెచ్ఎస్ ను వెంటనే అమల్లోకి తేవాలి నేడు నారాయణపేట మండల (డిటిఎఫ్) నూతన కమిటి కన్వీనర్ గా మౌనిక కో-కన్వీనర్ గా కవిత నియామం నేడు నారాయణపేట కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో జరిగిన సమావేశంలో నారాయణ పేట నూతన కమిటీ ఎన్నికయింది ఈ కార్యక్రమంలో (డిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు హైమావతి ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర మక్తల్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికైన హామీల్లో చెప్పినట్టుగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానమైన ఓపిఎస్నేస పునరుద్ధరించాలి ప్రభుత్వం ఇంకా ఆలస్యం చేయకుండా (పి ఆర్ సి) నివేదికను తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో పిఆర్సి ఇవ్వాలి ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు చేపట్టాలి ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్స్ ను వెంటనే అమాల్లోకి తేవాలని డిమాండ్ చేసారు కన్వీనర్ మౌనిక కో-కన్వీనర్ కవిత వారు మాట్లాడుతూ సంఘంలో తమకు అప్పగించిన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై స్పందిస్తామని తెలిపారు జిల్లా అధ్యక్షురాలు హైమావతి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా కామన్ స్కూల్ విద్యా విధానం కోసం శాస్త్రీయమైన విద్యా విధానం కోసం నిరంతరాయంగా ఉద్యమిస్తోంది వృత్తి నిబద్ధత మరియు సామాజిక బాధ్యతతో ఒకవైపు ఉపాధ్యాయుల సమస్యలపై ఉపాధ్యాయ వ్యతిరేక జీవోలపై ప్రభుత్వ విధానాలపై మాట్లాడుతూనే అంతే బాధ్యతతో విద్యార్థులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతుంది పై అధికారుల నిరంకుశ పోకడలను నిరంతరం ప్రతిఘటిస్తుందని అందరికీ ఒకే విధమైన నాణ్యమైన విద్య అందడం డిటిఎఫ్ సామాజిక లక్ష్యాలలో ప్రధానమైనదని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర మక్తల్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇటుక బట్టి

**-- వాల్టా చట్టానికి తూట్లు.**

**-అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఇటుక బట్టిలు సంబంధిత అధికారుల అనుసంధానంతో నడుస్తున్న వ్యవహారం**





సామజిక తెలంగాణ అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ప్రేమ్ ::-
టేక్మాల్ మండల పరిధిలోని టేక్మాల్ సర్మన్ కుంట తాండ గ్రామ పంచాయతీల శివారులో ఆదర్శ పాఠశాల కస్తూర్బా గాంధీ గిరిజన ఆశ్రమ పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇటుక బట్టిలు నిర్వహిస్తున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. వాల్టా చట్టానికి విరుద్ధంగా, అవసరమైన అనుమతులు లేకుండానే ఈ బట్టిలు కొనసాగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్థులు పలు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇటుక బట్టిల నిర్వహణకు సంబంధించి పర్యావరణ అనుమతులు, పంచాయతీ పంచాయతీరాజ్ శాఖ అనుమతి, మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ, అటవీశాఖ విద్యుత్ శాఖ అనుమతి వంటి కీలక అనుమతులు తప్పనిసరి అయినప్పటికీ, సంబంధిత నిబంధనలను పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. వ్యవసాయ భూముల్లోనే మట్టి తవ్వకం చేసి, భారీ స్థాయిలో ఇటుకల తయారీ చేపడుతున్నారని సమాచారం. ఈ అక్రమ కార్యకలాపాల వల్ల పర్యావరణానికి నష్టం కలగడమే కాకుండా, వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే బట్టిల నుంచి వెలువడుతున్న పొగ కారణంగా సమీప ఆదర్శ పాఠశాల కస్తూర్బా గాంధీ గిరిజన ఆశ్రమ పాఠశాల వాహనదారులుకు ప్రజలు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి అక్రమంగా నడుస్తున్న ఇటుక బట్టిలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## TGEJAC రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు తెలంగాణలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఏకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపె కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ( I T I )



నల్గొండ బ్యూరో ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ)
నల్గొండ కొత్త / బాలికల మధ్యాహ్నం భోజన విరామ సమయంలో 01:00 గంటలకు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ వైఖరిని నివసిస్తూ తమకు రావాల్సిన న్యాయపరమైన 2 e PRC 51% ఫిట్మెంట్ వెంటనే అమలు చేయాలని, అలాగే 2023 నుంచి రావలసిన ఐదు డిఏ లు తక్షణమే ఇవ్వాలని ,ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీమును వెంటనే అమలు చేయాలని 13 వేల పైచిలుకు ఉన్న ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలని మరియు ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు జూలా ను రద్దుచేసి ఌూలా ను అమలు పరచాలని ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో TETGOA రాష్ట్ర కార్యదర్శి జంజిరాల వెంకన్న, మరియుETGOA నల్లగొండ జిల్లా అధ్యక్షులు బి. శ్రీరాములు రాథోడ్ మరియు టీఎన్జీవోస్ యూనియన్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం గిరిధర్ గార్లు, పై డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐటిఐ ఉద్యోగ ఉద్యోగిని లు పాల్గొనడం జరిగింది.

## పద్మశ్రీ" మంద కృష్ణ మాదిగ ను కలిసిన (బద్దం)వేల్పుల భాస్కర్



ఖమ్మం ఉమ్మడి ( ప్రతినిధి బ్యూరో జెనరేష్) ఏప్రిల్ 18 (సామాజిక తెలంగాణ న్యూస్) :

--మాదిగ ఐక్యవేదిక నాయకులు

వివిధ కార్యాచరణలో భాగంగా గురువారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను. కాకర్ల గ్రామంలో మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు, సుజాతనగర్ మండల ప్రాంతంలో రాఘవాపురం. సింగభూపాలెం గ్రామాలలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాలను త్వరలో ప్రారంభోత్సవం చేయుటకు ముఖ్యఅతిథిగా రావాలని కోరారు, ఈ సందర్భంగా పూలబోకై అందించి శాలువాతో సత్కరించారు, సానుకూలంగా స్పందించిన ఆయన విగ్రహాల ప్రారంభోత్సవానికి తప్పకుండా వస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, హామీ ఇవ్వడం ఎంతో సంతోషకరమని ఐక్యవేదిక నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్య వేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ ,కార్యదర్శి గుండేటి వెంకట రాములు ,సహాయ కార్యదర్శి కేసుపాక వెంకటేశ్వర్లు ,మండల నాయకులు వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు

## పీహెచ్ డీ పట్టా అందుకున్న దారెల్లి తిమోతి.

**-మూడు దశాబ్దాలుగా వివిధ రంగాల్లో అంచెలంచెలుగా ఎదిగిన తిమోతి..**



తల్లాడ ఏప్రిల్ 17, సామాజిక తెలంగాణ న్యూస్...

ఖమ్మంజిల్లా తల్లాడ మండలం కొత్త వెంకటగిరి క్రాస్ రోడ్డులో నివాసం ఉంటున్న దారెల్లి తిమోతి పిహెచ్ డీ పట్టా పొందారు. హెన్రీ మార్టిన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ రీసెర్చ్ సెంటర్ లో ఆయన పీహెచ్ డీ పూర్తి చేసి పత్రాన్ని అందుకున్నారు.గత మూడు దశాబ్దాలుగా ప్రజలకు పాస్టర్ గా సేవలందిస్తూ అన్ని రంగాల్లో అంచెలంచెలుగా ఎదిగారు.1994 నుండి 97 వరకు కేరళలో బ్యాచిలర్ ఆఫ్ తీయాలజీ చదువుకొని అనంతరం పాస్టర్ గా రెండు రాష్ట్రాల్లో బోధ చేస్తూ 1999లో మాస్టర్ ఆఫ్ డివినీటి చదువుకొని బైబిల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకున్నారు.గత 2018 నుండి ఆర్చ్ బిషప్ గా ఉన్న ఆయన ప్రస్తుతం పీహెచ్డీ పట్టాను పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాల్లో ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించానని,పిహెచ్ డి పట్టా పొందడం సంతోషంగా ఉందన్నారు.

## వేములవాడ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్ సామాజిక సేవకులు

**-అభినందించి జ్ఞాపికను బహుకరించిన ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్.**




(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామజిక తెలంగాణ పత్రిక) ఏప్రిల్-17

వేములవాడ ఎక్సైజ్ స్టేషన్లో విధులు నిర్వహించి కరీంనగర్ కు బదిలీ అయిన ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్ ను బుధవారం వేములవాడ ఎక్సైజ్ స్టేషన్లో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అభినందించి జ్ఞాపికను బహుకరించారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ రవికుమార్ వికలాంగులకు,నిరుపేద వృద్ధులకు,అనాధ ఆశ్రమాలలో అన్నదానాలు చేస్తూ,సామాజిక సేవలు చేస్తూ పలువురి తో ప్రశంసలు,సన్మానాలు, అవార్డులు ఎన్నో అందుకున్న రవికుమార్ ఎక్సైజ్ శాఖకు గర్వకారణం అని అన్నారు.వేములవాడ లో అంకిత పూర్వకముగా విధులు నిర్వహించి ఇక్కడ వేములవాడలో పనిచేసిన రోజులు ఏ పని చెప్పినా ఓర్పుతో శ్రమతో ఆ పని పూర్తి చేసేవారు.రవి సేవలు కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్స్,ఉమ్మడి జిల్లా యూనియన్ అధ్యక్షులు నగేష్ గౌడ్ పాల్గొన్నారు. రవికుమార్ మాట్లాడుతూ మా అధికారి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ను అభినందిస్తూ నాకు జ్ఞాపికను బహుకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# నిత్యవసరాల ధరలను నియంత్రించాలి

**-వేల్పుల భాస్కర్**

ఖమ్మం ఉమ్మడి (ప్రతినిధి బ్యూరో జెనరేష్) ఏప్రిల్ 18 (సామాజిక తెలంగాణ న్యూస్) :

రోజురోజుకు చాప కింద నీరులా పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని ఇప్పుడున్న వాటి ధరలను వెంటనే తగ్గించాలని మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మంచి నూనె చింతపండు కందిపప్పు కారం పసుపు పిండి దినుసులు తదితర సరుకుల ధరలు నిరంతరం పెరుగుతున్న పరిస్థితుల్లో పేద సామాన్య మధ్య తరగతి కుటుంబాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, గతంతో పోలిస్తే ఇప్పుడు మూడు రెట్లు నిత్యవసరాల ద్వారా ప్రజల కుటుంబాలపై ఆర్థిక భారం పడుతున్నదని, దానిద్వారా కుటుంబ పోషణ భారమై అప్పులు చేయవలసిన పరిస్థితి వస్తున్నదని, కాలం గడుస్తున్న కొద్దీ సరుకుల ధరలు అయితే పెరిగిపోతున్నాయి గాని సామాన్య




ప్రజల ఆర్థిక స్థితి గతి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అన్నారు" పండించే రైతుకు సరైన గిట్టుబాటు ధర దక్కటం లేదు కానీ ఆ రైతు దగ్గర కొనుగోలు చేసే కార్పొరేట్ దందా దారులు వారు నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేయవలసి వస్తున్నదని ఆ భారం మరల ప్రజలపైనే పడుతున్నదని అన్నారు" పేద ప్రజల నడ్డి విరిచే విధంగా ధరలు పెరిగిపోతుంటే ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు, గత ఆరు నెలలుగా నిత్యవసరాల ధరలు ఎంత పెరిగాయో ఒక్కసారి ప్రభుత్వాలు విశ్లేషించుకోవాలన్నారు, పెరుగుతున్న ధరల వలన సామాన్యులు మూడు పూటలా తిండి కూడా తినలేక పోతున్నారని మండిపడ్డారు, వెంటనే ప్రభుత్వాలు స్పందించి అడ్డగోలుగా పెరుగుతున్న సరుకుల ధరలను తగ్గించి నియంత్రించకపోతే ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని తెలిపారు, ధరలను అదుపు చేసే ప్రక్రియ వెంటనే ప్రభుత్వాలు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు, అలాగే నిత్యవసర సరుకుల విక్రయ కల్తీదారులపై అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని వాటి ద్వారా ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు, ధరల పెరుగుదల అంత చిన్న విషయమేమీ కాదని ఇదో మరో ఉద్యమం కాకముందే స్పందించి నియంత్రించకపోతే ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వాలు గురికాక తప్పదఅన్నారు

## డీలిమిటేషన్ పేరిట దక్షిణాదిపై దాడి బీజేపీ వెంటనే క్షమాపణ చెప్పాలి కూకట్‌పల్లి కాంగ్రెస్ యువనేత గాదె శివ డిమాండ్

కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

డీలిమిటేషన్ బిల్లు చట్టసభలకు వచ్చిన ఈ కీలక సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు అన్నీ కలిసి మన హక్కుల కోసం ముక్తకంఠంతో పోరాడాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. రేవంత్ రెడ్డి ఇప్పటికే తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. అలాగే ఎం.కె. స్టాలిన్, పినరాయి విజయన్ గార్లు కూడా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని గట్టిగా ప్రశ్నించారు. ఈ రోజు మీరు ప్రశ్నించకపోతే, రేపు దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయానికి మీరు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇది కేవలం రాజకీయ అంశం కాదు -- భవిష్యత్తులో మన రాష్ట్రాల అభివృద్ధి, హక్కులు, న్యాయం అన్నీ ప్రమాదంలో పడే పరిస్థితి. బీఆర్ఎస్,స్థానిక బీజేపీ, టీడీపీ, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయాలను పక్కనపెట్టి దక్షిణాది హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం



ఇది. తెలంగాణ రాష్ట్రం వేలాది అమర వీరుల త్యాగాల ఫలితం. సోనియా గాంధీ ప్రజల భావోద్వేగాన్ని గౌరవించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేశారు. అలాగే సుష్మా స్వరాజ్ గారు కూడా తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటి పవిత్రమైన రాష్ట్రాలను అవమానించేలా బీజేపీకి చెందిన కొందరు నాయకులు మాట్లాడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలను పాకిస్తాన్‌తో పోల్చడం తెలుగు ప్రజలను అవమానపరచటమే. ఇది రెండు రాష్ట్రాల ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే చర్య. బీజేపీ ఇప్పటికే విభజన హామీలను అమలు చేయకుండా, బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించకుండా దక్షిణాది రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ, ఇప్పుడు ఇలాంటి వ్యాఖ్యలతో మరింత అవమానానికి పాల్పడుతోంది. దీనిపై బీజేపీ కేంద్ర నాయకత్వం నుంచి స్థానిక నాయకుల వరకు ప్రతి ఒక్కరూ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. గత పన్నెండు సంవత్సరాలుగా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయానికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉంది దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడుకోవడం కోసం మేము సిద్ధంగా ఉన్నాం. బీజేపీ వెంటనే తన వైఖరిని మార్చుకుని క్షమాపణ చెప్పాలి, లేదంటే ప్రజల తీర్పు తీవ్రంగా ఉంటుంది.

## గిరిజన సమస్యలపై ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులకు వినతి






గండీడ్ ఏప్రిల్ 17 (సామాజిక తెలంగాణ)

లాల్యా నాయక్ తండ, అయ్యవారిపల్లి గ్రామంలో ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు గౌరవనీయులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ గారిని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన సమాజానికి సంబంధించిన పలు ˇమస్యలను వివరించారు.ఈ సందర్భంగా సంఘం తరఫున పలు ముఖ్యమైన డిమాండ్లు సమర్పించారు. ముఖ్యంగా ఎస్టీ రిజర్వేషన్‌ను కేంద్రంలో 7% నుంచి 10%కు పెంచాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే డిలిమిటేషన్ కమిటీలో నియోజకవర్గాల రిజర్వేషన్లను జిల్లా యూనిట్‌గా తీసుకుని ఎస్టీలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.గిరిజన విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా మార్చాలని, రేషనలైజేషన్ ప్రక్రియలో తండా పాఠశాలలను మినహాయించాలని డిమాండ్ చేశారు. అదనంగా గిరిజన ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ అంశాలన్నింటినీ ఎస్టీ జాతీయ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చేయాలని సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. దీనిపై కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గోవింద నాయక్, మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి హిరాలాల్ రాథోడ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు రాంసింగ్ నాయక్ తదితర సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**-న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి**

**-తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**

**-మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు**



జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) ఏప్రిల్ 17 :

రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధి ,ంచిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు.దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఏౌడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేడు భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాలలో ఆర్డీఓలకు,తహశీల్దార్లకు వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది.తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు.జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి.రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి.హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి.సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి.2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి.పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించకుంటే సెక్రెటేరియట్ ను ముట్టడిస్తాం మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**ఏప్రిల్ 17 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**
ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కరించకుంటే సెక్రెటరీయేట్ ను ముట్టడిస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన సనత్ నగర్ లోని సుభాష్ నగర్, కైలాష్ నగర్, జ ట్రైప్ క్వార్టర్స్, డిఎన్ఎమ్ కాలనీలలో అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు ప్రధానంగా నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఒక వైపు తీవ్రమైన ఎండలు, మరో వైపు నీటి కొరత తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం లో ఒక్కరోజు కూడా ఇలాంటి ఇబ్బందులు రాలేదన్నారు. కైలాష్ నగర్ సుభాష్ నగర్ ప్రెసిడెంట్ భోగి బాలరాజ్ ఆధ్వర్యంలో వందలాదిగా మహిళలు వచ్చి చాలీచాలని నీటిని సరఫరా చేస్తే తమ అవసరాలను ఎలా తీర్చుకోవాలని రోజు మార్చి రోజు వచ్చే నీటితో కూడా కేవలం గంటసేపై ఇస్తున్నారని అది కూడా చాలా తక్కువ ప్రెషర్తో వస్తుందని ఎమ్మెల్యే తలసానితో వారి ఆవేదనను తెలిపారు, స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సనత్ నగర్, అమీర్ పేట ప్రాంత ప్రజల నీటి అవసరాలను దృష్టిలో



ఉంచుకొని రిజర్వాయర్ నిర్మించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ప్రభుత్వ పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర రాజధాని ప్రజలకు ప్రభుత్వం త్రాగునీటిని ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ఉండటం బాధాకరం అన్నారు. నల్లాలకు విడుదల చేయడానికి లేని నీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడానికి ఎలా వస్తున్నాయని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కేసీఆర్ ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి 5 కోట్ల రూపాయలు ఏడాదికి ఇచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క పైసా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం



చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండే ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని స్పష్టం చేశారు. అలాగే డివిజన్ అధ్యక్షులు పాల్ రెడ్డి మాట్లాడుతూ ఏ కష్టం లేకుండా పది సంవత్సరాలు తెలంగాణ ప్రభుత్వం గర్వంగా పరిపాలించిందని అటువంటిది ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మనిషికి కష్టాలు ఎక్కువైతున్నాయని ప్రతి మనిషికి నీరు చాలా అవసరమని వెంటనే ప్రభుత్వం నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఎమ్మెల్యే వెంట వాటర్ వర్క్స్ జిఎం సతీష్, డిజిఎం ఆశిష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్, మీర్జా ఖలీల్ బెగ్, కరుణాకర్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ గౌడ్, కొత్తపల్లి అర్జున్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, జమీర్ బెగ్, ఎస్పీ చక్రవర్తి, ఓం ప్రకాష్ శర్మ, సాదక్ అలీ, ఒమర్, శివ, భోగి పృథ్వీరాజ్, భోగి ప్రియవర్ధన్, గణేష్, పులి సాయి, బాబా తదితరులు పాల్గొన్నారు

# ఎండలు మండుతున్నాయి జాగ్రత్తలు తీసుకోండి

**-డాక్టర్ చల్లా కోటయ్య స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు**



**హైదరాబాద్, ఏప్రిల్ 17, సామాజిక తెలంగాణ:-**
ఈ వేసవి లో భానుడు ప్రతాపం చూపుతున్నాడు. నీడ కోసం, నీటి కోసం పశు, పక్షాదులు అల్లాడుతున్నాయి. మనషులు వివిలలాడుతున్నారు. ఈ ఎండలో తప్పని సరి ప్రయాణాలు చేయవలసి వస్తే పరిశుభ్రమైన త్రాగు నీటిని వెంట తీసుకెళ్ళండి. మసాల ఫుడ్ కు దూరంగా ఉండండి. సాత్విక ఆహారాన్ని తీసుకుని వీలైనంత ఎక్కువ ద్రవాలు మజ్జిగ, పండ్ల రసాలు వంటివి తీసుకోండి. ఎండలో నడవాల్సి వస్తె తప్పకుండా తలపై బట్ట, లేదా గొడుగు పెట్టుకోండి, ఉదయం 10గంటలలోపు, సాయంత్రం 5గంటల తర్వాత ప్రయాణం చేస్తే కొంత వరకు వేడి తాపాన్ని తట్టుకోవచ్చు అని కోటయ్య తెలిపారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ పక్షులకోసం, పెంపుడు జంతువుల కోసం మీ ఇంటి ఆవరణలో నీళ్ళు పెట్టండి. అని స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చల్లా కోటయ్య తెలియజేశారు .

# భర్త హత్యకు భార్య సుపారి
# మిస్సింగ్ కేసు మర్డర్గా వెలుగులోకి

**-అక్రమ సంబంధం నేపథ్యంలో కుట్ర**
**రూ.5 లక్షల ఒప్పందం**
**-దారుణంగా హత్య చేసి ఆధారాల నాశనం**

**సామాజిక తెలంగాణ, పరకాల, ఏప్రిల్ 17:**
హనుమకొండ జిల్లా పరకాల పరిధిలో సంచలనం రేపిన మిస్సింగ్ కేసు హత్యగా తేలింది. ఈ నెల 8వ తేదీన మడికొండ సాంబయ్య తన కుమారుడు సుమన్ భరత్ కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి అసలు నిజాన్ని వెలికితీశారు. పోలీసుల విచారణలో బయటపడిన వివరాల ప్రకారం... పరకాలకు చెందిన సుమన్ భరత్ (38)కు 2012లో లావణ్యతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా, లావణ్యకు ఇమ్మడి నరేశ్తో పరిచయం ఏర్పడి, అది అక్రమ సంబంధానికి దారి తీసింది. ఈ నేపథ్యంలో భర్త తరచూ మద్యం సేవించి వేధింపులకు గురిచేస్తున్నాడని భావించిన లావణ్య, అతన్ని హత్య చేయాలని నిర్ణయించింది. ఈ కుట్రలో భాగంగా తన తమ్ముడు పెండల రాజు, ప్రియుడు నరేశ్లతో కలిసి గోవిందరావుపేటకు



చెందిన చిరంశెట్టి వెంకటేశ్వర్లును సంప్రదించి రూ. 5 లక్షలకు సుపారి ఇచ్చారు. ముందుగా రూ. 4. 59 లక్షలు చెల్లించారు. ఏప్రిల్ 3న రాత్రి సుమన్ భరత్ను ములుగు ప్రాంతానికి మాయమాటలతో పిలిపించి, వ్యవసాయ పొలం వద్దకు తీసుకెళ్లి మద్యం తాగించారు. అతను మత్తులో ఉండగా వెంకటేశ్వర్లు బీర్ బాటిల్తో తలపై దాడి చేసి హత్య చేశాడు. అనంతరం పెట్రోల్ పోసి మృతదేహాన్ని తగులబెట్టారు. ఈ ఘటనను నిందితులు వీడియో కూడా తీశారు. తరువాతి రోజు లావణ్య, రాజు అక్కడికి వెళ్లగా వీడియోలు చూపించి మిగిలిన డబ్బు తీసుకున్నారు. అనుమానం రాకుండా లావణ్య పరకాలకు తిరిగి వెళ్లింది. ఆపై నిందితులు మృతదేహ అవశేషాలను సంచిలో వేసి సమీప వాగులో పడేశారు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని సంఘటనా స్థలానికి తీసుకెళ్లగా, అక్కడి నుండి ఎముకల ముక్కలు, బూడిద, బీర్ బాటిల్ ముక్కలు తదితర ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. దయ్యాల వాగులో పడేసిన అవశేషాలను కూడా సీజ్ చేశారు. ఈ కేసులో మొత్తం ఐదుగురిని అరెస్టు చేసిన పోలీసులు, వారి వద్ద నుండి ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది

# వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ నియామకం



**ఏప్రిల్ 17 సామాజిక తెలంగాణ వరంగల్ ప్రతినిధి మోమిన్**
వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీని 10 మంది సభ్యులతో ఏర్పాటు చేశారు. రాష్ట్ర సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక ఈ మేరకు శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీకి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చైర్మన్ గా ఉంటారు. సభ్యులుగా శ్రీరామ్ రామచందర్, మెండు రవీందర్, దొంతు నవీన్, ఎండి హుస్సేన్ పాషా, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల్ల సోమేశ్వరరావు, పెద్దపల్లి వరప్రసాద్, బొడిగ శ్రీనివాస్, బొల్లెపల్లి రాజు సభ్యులుగా నియమిస్తూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు ఈ కమిటీకి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఆయుబ్ అలీ మెంబర్ కన్వీర్ గా వ్యవహరిస్తారు. ఈ కమిటీలో దక్షిణ మధ్య రైల్వే, టీ జి ఎస్ ఆర్ టి సి ప్రతినిధులు, సమాచార శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. కొత్తగా ఏర్పడిన నూతన కమిటీ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు .

# తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదిక నేతృత్వంలో

**క్రైస్తవులపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని నిరసిస్తూ ఐక్య కార్యచరణ సమావేశం .**
**- ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి హాజరు .**
**1950 నాటి రాష్ట్రపతి ఆర్డర్ కు నలుగురు బ్రాహ్మణులే కారణం.**
**- తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదిక ఆరోపణ**

**తల్లాడ ఏప్రిల్ 17, సామాజిక తెలంగాణ న్యూస్...**
భారత రాజ్యాంగం ఏర్పడిన 8 నెలల్లోనే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను నిరాకరిస్తూ వచ్చిన 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను, ఆనాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ,రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్, హిందూ మహాసభ సభ్యుడు కేయం మున్షి,క్రైస్తవుల ప్రతినిధి హెచ్ జీ ముఖర్జీ,ఈ నలుగురు బ్రాహ్మణుల వల్లనే ఆనాటి రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడ్డాయని దీనిని వెంటనే రద్దుచేసి పార్లమెంటులో చట్టం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఎమ్మార్పీఎస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ




పేర్కొన్నారు.ఆ శుక్రవారం జరిగిన జరిగిన తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదికలో విజ్ఞప్తి చేశారు.దళితక్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు;బ్రదర్ సంగసాని శ్రీనివాస్ అధ్యక్షతన తల్లాడ అంబేద్కర్ భవన్ నందు శుక్రవారం సమావేశం జరిగినది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మరియు తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు హాజరై ప్రసంగిస్తూ.ఒకనాడు మా దేవాలయాల్లోకి రాకూడదని అన్నది “వివక్ష” అయితే,ఈనాడు ఒక దేవాలయములోనికి పోతే మీ ఎస్సీ హోదా రద్దు చేస్తాం అనడం కూడా “వివక్షే “.ఎస్టి,ఓసి,బీసీలు చర్చిలకు వెళ్తే రద్దు కాని రిజర్వేషన్లు కేవలం ఎస్సీలు చర్చికి వెళ్తే ఎందుకు రద్దు అవుతాయో వివరించాలని తల్లాడ మండల క్రైస్తవ ఐక్యవేదిక డిమాండ్ చేసింది.1950లో కేవలం హిందూ దళితులు మాత్రమే ఎస్సీలు అన్నారు.1956లో సిక్కులు కూడా ఎస్సీలు అని,1990లో బౌద్ధులకు కూడా ఎస్సీ వర్తిస్తుందని ఆర్డర్ను సవరించారు.అదే తరహాలో దళిత క్రైస్తవులు కూడా ఎస్సీలు అని సవరించాలన్నారు.సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై క్రైస్తవ సంఘాలన్నీ ఒకే తాటిపై కొచ్చి,క్రైస్తవ మతం స్వీకరించిన దళితులకు అండగా నిలిచి,దళిత హక్కులను సాధించుకోవడానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో క్రైస్తవులంతా ఐక్య ఉద్యమాలకు సంసిద్ధులు కావాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ సమావేశంలో టిసిసి రాష్ట్ర కోశాధికారి రెవ.మేకల ప్రసాదరావు,సత్తుపల్లి నియోజకవర్గ ఏఐసిసి అధ్యక్షులు రెవ.కెనడీ రాజ్,టిసిసి జిల్లా నాయకులు రెవ.బాబురావు,ఎన్సిసి తల్లాడ మండల అధ్యక్షులు బ్రదర్.ఇసనపల్లి శ్రీనివాసరావు,ఏఐసిసి అధ్యక్షులు పాస్టర్ డానియల్,టిసిసి అధ్యక్షులు బ్రదర్.సాల్మన్ రాజ్ మరియు కె.వి ఇశ్రాయేలు,ఏసిఏ మండల అధ్యక్షులు రెవ.బిషప్ దారెల్లి తిమోతి,మేడి యాకోబు,దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జమ్మికుంట పట్టణ ఉపాధ్యక్షుడిగా కొమ్ము అశోక్ -- ఘన సన్మానం



**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 17 ఏప్రిల్**
జమ్మికుంట పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్ము అశోక్ను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ, కొమ్ము అశోక్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడని కొనియాడారు. ఉద్యమ సమయంలో విద్యార్థులను సమీకరించి అనేక కార్యక్రమాలు నిర్వహించాడని తెలిపారు. నాయకత్వ లక్షణాలు ఉన్న అశోక్కు ఈ పదవి రావడం సంతోషకరమని పేర్కొన్నారు.అలాగే, బీజేపీ జమ్మికుంట పట్టణ ఉపాధ్యక్షుడిగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, మోడెమ్ రాజు, పొడేటి అనిల్, బూర్గుపల్లి రాము, రామిడి శ్రీకాంత్ రెడ్డి, మహ్మద్ అంజద్, చల్లూరి ప్రభాకర్, జిల్లెల్ల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లిలో ఘనంగా పోషణ్ పక్షోత్సవాలు
## తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 17 ఏప్రిల్

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో 'పోషణ్ పక్షోత్సవ' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులకు పౌష్టికాహారం, ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో 'విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే' మరియు 'ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ డెవలప్‌మెంట్' డేలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి పౌష్టికాహారం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే చిన్నపిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా చేర్పించి, ప్రభుత్వం అందించే సదుపాయాలను వినియోగించుకోవాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల, సూపర్వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు బోగ కరుణ, గంగారపు తిరుపతమ్మ, నమిండ్ల కవిత, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు సునీత, లతతో పాటు పెద్ద సంఖ్యలో గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తక్షణమే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలి

జవహర్ నగర్ సామాజిక తెలంగాణ

గతంలో మోడీ కూడా తెలంగాణ ఏర్పాటును కించపరచుతు తల్లిని చంపి బిడ్డను తీశారని తెలంగాణపై అక్కస్ ను వెలగక్కాడు - టి. సత్య ప్రసాద్ సిపిఐ ఉప్పల్ మండల్ కార్యదరి సిపిఐ ఉప్పల్ మండల్ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద బిజెపి ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మ దగ్ధంలి.... ఈ సందర్భంగా టి.సత్యప్రసాద్ సిపిఐ ఉప్పల్ మండల్ కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియపై పదేపదే బిజెపి నాయకులు తీవ్రమైన విమర్శలు చేయడమే కాకుండా తమ వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోరుతూ వేలాదిమంది తమ జీవితాలను త్యాగాలు చేశారు. తిరిగిరాని తమ ప్రాణాలను తృణప్రాయంగా రాష్ట్ర సాధన కోసం అర్పించిన అమరవీరులను బీజేపీ అవమాన పరుస్తున్నది . బీహార్ ఎన్నికల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణపై విషం చిమ్ముతూ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో సాధారణ ప్రజలు భూస్వాములకు వ్యతిరేకంగా పెట్టి చాకిరీ రద్దు చేయాలని దొర గడీలను కూల్చుతూ సాయుధ పోరాటం ద్వారా సమరశీల



ఉద్యమాన్ని నడిపి తెలంగాణను విముక్తి చేశారు. ఇంతటి త్యాగాలతో కూడిన తెలంగాణ చరిత్ర తెలియని బిజెపి మూర్ఖులు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రజలందరూ రోడ్లమీదకు వచ్చి తమ నిరసన గళాన్ని విప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోట్లాది రూపాయలు పన్నులు కేంద్రానికి కడుతున్నప్పటికీ రాష్ట్రాలకు కేటాయిస్తున్న నిధులలో తెలంగాణకు అతి తక్కువ నిధులు కేటాయిస్తూ వివక్షకు గురిచేసినప్పటికీని ఇక్కడ ఉన్నటువంటి 8 మంది ఎంపీలు కనీసం నోరు విప్పకుండా మోడీకి గులాంగిరిగా ఉంటూ తమ బానిసత్వాన్ని ప్రదర్శించుకోవడం అత్యంత



సిగ్గుచేటు అని విమర్శించారు. భూస్వాముల, మతోన్మాద రాజకీయ ప్రతినిధులైన బీజేపీడ ఎం.ఐ.ఎం లాంటి పార్టీలు మత విద్వేషాలకు రెచ్చగొడుతూ తమ రాజకీయ ప్రాబల్యాన్ని కాపాడుకుంటున్నారు. బేషరతుగా బిజెపి నాయకులు ఢ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పకపోతే భవిష్యత్తులో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు...ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఉప్పల్ మండల్ నాయకులు చంద్రశేఖర్, సంజు, ఏఐవైఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం మహిళ కన్వీనర్ సోనం యోగిత, ఏఐవైఎఫ్ నాయకులు వికాస్ రెడ్డి, మనీష్, సాజిత్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ, లస్సి ప్యాకేట్లు అందజేసిన

**- గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్.**
**- పంచాయతీ సెక్రటరీ సుభావతి.**



జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) ఏప్రిల్ 17:

మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో పాల్వాయి రోడ్డుకు జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గారు పంచాయతీ సెక్రటరీ తో కలిసి పరిశీలన చేయడం జరిగింది. అలాగే కూలీలకు ఎండలు ఎక్కువ ఉన్నందువల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉన్నందువల్ల తగు జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలనీ పలు చూచనలు చేసి కూలీలకు మజ్జిగ, లస్సి ప్యాకేట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబెర్ సోమసుందర్, ఫీల్డ్ అసిస్టెంట్ బీసన్న, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో అగ్నిమాపక సిబ్బందికి వాసవి క్లబ్ ఘన సన్మానం



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 17 ఏప్రిల్

జమ్మికుంటలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 'క్యాలెండర్ ఆఫ్ ది ఇయర్' కార్యక్రమాల భాగంగా అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక అగ్నిమాపక కేంద్రం సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ప్రాణాలకు తెగించి ప్రజల ఆస్తిపాస్తులను రక్షించే అగ్నిమాపక సిబ్బంది సేవలు అమూల్యమని ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు కొనియాడారు. సమాజ సేవలో వాసవి క్లబ్ ఎల్లప్పుడూ ముందుండి సేవలందిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గుడివాడ వెంకట సతీష్, సెక్రటరీ రేణికుంట రాజు, గోసేవ కోఆర్డినేటర్ రావికంటి నీలకంఠం, జోన్ చైర్‌పర్సన్ అయితు రమేష్ తదితరులు పాల్గొన్నారు. అగ్నిమాపక సిబ్బందికి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## గాయత్రి బ్యాంక్‌లో నిర్భయ డెత్ క్లెయిమ్ చెక్ పంపిణీ -- బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 17 ఏప్రిల్

జమ్మికుంటలోని గాయత్రీ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లో నిర్వహించిన కార్యక్రమంలో నిర్భయ సేవింగ్స్ ఖాతా కింద ప్రమాద భీమా ద్వారా చెక్ పంపిణీ చేశారు. బ్యాంక్ ఖాతాదారు నాగపురి వెంకటస్వామి ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఆయన నామిని భార్య నాగపురి విజయకు రూ.1 లక్షల చెక్కును అందజేశారు. ఈ చెక్కును మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్ ) చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మధ్యతరగతి వ్యాపారులు, ఉద్యోగ వర్గాలకు గాయత్రి బ్యాంక్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. తక్కువ చార్జీలతో ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని అన్నారు.అలాగే, 24 గంటల పాటు ఏటీఎంలలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో బ్యాంక్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఒడ్డుల మహేందర్, కౌన్సిలర్లు పోనగంటి రాము, కోలుగురి సురేష్, చింతల శ్రీనివాస్, చుంచు శివ, కందాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో దొరికిన వస్తువులను బాధితులకు అందజేసిన ఆటో డ్రైవర్

**–ఆటో డ్రైవర్ ను అభినందించిన ఐజ ఎస్ఐ శ్రీనివాసరావు**



సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17:

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని గురువారం రాత్రి లోకల్ ఆటో డ్రైవర్ వినోద్ కు ఆటో లో ప్రయాణం చేసిన వారి వస్తువులు అనగా తాళి బొట్టు , ఆర్తి గుండ్లు మర్చిపోయారు. వారు మర్చిపోయిన వస్తువులను లోకల్ ఆటో డ్రైవర్ బిసన్న వారి సహాయం తో పోలీస్ స్టేషన్ లో బాధితులకు అప్పగించడం జరిగింది. పోలీస్ వారు వినోద్ ,బీసన్నను. అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా ఐజ ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతోమంది మీ ఆటో లలో ప్రయాణిస్తున్న సందర్భంలో తొందరపాటున కొన్ని వస్తువులు గాని ,బ్యాగులు గాని మర్చిపోవడం జరుగుతుంది. మర్చిపోయిన వాటిని మంచి మనసుతో ప్రతి ఒక్కరూ తిరిగి వారికి అప్పగించాల్సిందిగా తెలియజేశారు.

## మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు డిమాండ్**



తల్లాడ/ఖమ్మం ఏప్రిల్ 17, సామాజిక తెలంగాణ న్యూస్...

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 15 శాతం రిజర్వేషన్లలో వర్గీకరణ ప్రకారం జనాభా ప్రాతిపదికన 11% రిజర్వేషన్లు మాదిగల కేటాయించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ లోపాల పైన తెలంగాణ గవర్నమెంట్ అనుసరించిన లోపాల పైన ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్పి జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చెప్పిన విధంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 15 శాతం రిజర్వేషన్లలో వర్గీకరణ ప్రకారం జనాభా ప్రాతిపదికన 11% రిజర్వేషన్లు మాదిగల కేటాయించాలని కోరారు. అదేవిధంగా మాదిగల జనాభా 10 నుండి 11% ఉంటుందని మా అధినేత మందకృష్ణ మాదిగమొదటి నుండి చెబుతున్నారు. అది కుల గణన సర్వేతో స్పష్టమైందని అన్నారు. కుల గణన ఇంకా పూర్తిస్థాయిలో శాస్త్రీయంగా జరగలేదని అలా జరిగితే మా జనాభా ఇంకా రెట్టింపు స్థాయిలో పెరుగుతుందనేది నిజమని తెలిపారు.కొంతమంది మేధావుల ముసుగులో జాతికి అన్యాయం చేసే విధంగా కేటాయించిన 9 శాతం రిజర్వేషన్లను స్వాగతించారు.వారు జాతికి ద్రోహం చేశారు అనేది రుజువైందని అన్నారు.పాలకుల మెప్పు కోసం జాతికి అన్యాయం చేసే విధంగా వ్యవహరించిన ద్రోహులకు జాతిలో స్థానం ఉండదని అన్నారు.ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే సందర్భంలోనే మంద కృష్ణ మాదిగ 11% శాతం వాటా మాదిగలకు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారని అన్నారు.మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుతం రేవంత్ రెడ్డి మీదనే ఉన్నదని అన్నారు.మాదిగల్లో ఉన్న పేదరికం తొలగించడానికి అన్ని రకాల నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగ జాతి మరింత సంఘటితం కావాలని.బలమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల అత్యున్నత కమిటీలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు చోటు కల్పించినందుకు దేశ ప్రధానమంత్రినరేంద్ర మోడీకి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు.ఇది మా జాతికి లభించిన గొప్ప గుర్తింపు,గౌరవం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ,ఎంఎస్ పి జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వర్లు మాదిగ,జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, రాష్ట్ర నాయకులు పగిడి కత్తుల ఈదయ్య,రాష్ట్ర నాయకులు చిలకా నాగరాజు,రాష్ట్ర నాయకులు గాజుల నరసింహారావు,జిల్లా నాయకులు కనకం జనార్ధన్ మాదిగ,టౌన్ అధ్యక్షులు బాకీ శ్రీను, సూర్యపల్లి నాగేశ్వరరావు, బుట్టి నాగేశ్వరరావు, చాగంటి నరసింహారావు, కర్రీ ఉపేందర్,చిలుముల వెంకటేష్,తోళ్ళ వెంకన్న, తోళ్ళ సురేష్,మర్రికంటి శేఖర్ ఎం7 న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా రిపోర్టర్ ఆదూరి రవి తదితరులు పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com